## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:298 | శుక్రవారం .మే 30 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదు: రేవంత్

- భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని ప్రశంస.
- ఆపరేషన్ సిందూర్‌కు రాజకీయాలకు అతీతంగా మద్దతిచ్చినట్లు తెలిపారు.
- మేడ్చల్ బాచుపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన జైహింద్ ర్యాలీలో పాల్గొన్న రేవంత్.
- పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలంటూ మోదీకి మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు.
- నాలుగు రోజుల యుద్ధం తర్వాత ఎందుకు ఆపారో స్పష్టత లేదన్నారు.
- అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం తానే ఆపినట్టు ప్రకటించడాన్ని గుర్తు చేశారు.
- యుద్ధం ఆపే విషయంపై ప్రధాని మోదీ అఖిలపక్షంతో చర్చించలేదని విమర్శ.
- గల్వాన్ ఘటనలో భారత కర్నల్ సంతోష్ మరణించినప్పుడు సమాధానం ఇవ్వలేకపోయామని వ్యాఖ్య.
- గతంలో ఇందిరాగాంధీ చైనాను, పాకిస్థాన్‌ను ఎదుర్కొన్న ధైర్యాన్ని ఉదహరించారు.
- 1971 యుద్ధంలో అమెరికా ఒత్తిడిని త్రోసికొట్టి పాక్‌ను ఓడించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు.

మేడ్చల్:
దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లోని బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ' నిర్వహించింది. వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు."ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాం. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపాం. 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదు. కానీ, యుద్ధం ఆపేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం తానే ఆపానని ప్రకటించారు. యుద్ధానికి మద్దతివ్వాలని అఖిలపక్షం నిర్వహించిన ప్రధాని మోదీ.. యుద్ధం ఆపే విషయంలో ఎందుకు చర్చించలేదు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడు. గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారు. గల్వాన్ ఘటనలో మన కర్నల్ సంతోష్‌ను పొట్టన పెట్టుకుంటే ఏమీ చేయలేకపోయాం. 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చింది. యుద్ధం ఆపాలని అప్పటి అమెరికా అధ్యక్షుడు... ఇందిరాగాంధీని బెదిరించారు. కానీ, ఆమె బెదిరింపులకు లొంగలేదు. పాక్‌ను ఓడించి.. ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారు" అని రేవంత్ అన్నారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లపై మంత్రి పొంగులేటి ఆగ్రహం

హైదరాబాద్:
ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల మంజూరులో నిర్లక్ష్యం తగదన్నారు. జూన్ 6లోపు లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాతో ప్రొసీడింగ్స్ కాపీలను అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటి నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో పని చేయాలన్నారు.



## కవితలో ఇంత ఆవేదన ఉందనుకోలేదు.. త్వరలోనే ఆమెను కలుస్తా

హైదరాబాద్:
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పందించారు. కవితలో ఇంత ఆవేదనతో ఉంది అనే విషయం ఈ రోజే తెలిసింది. కవిత వ్యాఖ్యలపై పార్టీలో చర్చ జరుగుతుంది. కవితతో మాట్లాడే ప్రయత్నం చేస్తా. కవిత సమస్యపై పార్టీలో తొందరలోనే కొలిక్కి వస్తుందని అనుకుంటున్నా.



2 లో



2లో..

## ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

- గత పాలనలో పరిశ్రమలు వెనకడుగు వేశాయని, భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తామని హామీ ఇచ్చారు.
- రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని అన్నారు.
- రాయలసీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తామని, రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉందని తెలిపారు.
- ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తామని, కర్నూలుకు హైకోర్టు బెంచ్

## పౌరుషాల గడ్డపై

### పసుపు జెండా రెపరెపలాడుతోంది: లోకేశ్



2లో..

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు



- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి

హైదరాబాద్,మే29:
హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు.

2లో..

## ప్యాకేజీ లభిస్తే..బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది
- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్



హైదరాబాద్,మే29:
తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## పాశ్చాత్య దేశాల 'ప్రాయశ్చిత్తం'

గాజాలో కళ్లముందు 19 నెలలుగా మారణహోమం సాగుతున్నా గుడ్లప్పగించి చూసిన పాశ్చాత్య దేశాలు ఇప్పటికి తెలివి తెచ్చుకున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచకోత 'నైతికంగా సమర్థించ లేనిది, పూర్తిగా అసమతౌల్యమైనద'ంటూ కొత్త రాగం అందుకున్నాయి. మొదట బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు ఇజ్రాయెల్ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటన చేయగా, కాస్త ఆలస్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ), జర్మనీ శ్రుతి కలపడం కొత్త పరిణామం.ఇన్నాళ్ల పాపానికిది ప్రాయశ్చిత్తం అనుకోవచ్చా? అనుమానమే. గాజాలో ఏణ్ణర్థం నుంచి అదే పనిగా బాంబుల వర్షం కురి పిస్తూ వేలాదిమంది ప్రజలనూ... వారికి తిండి నీళ్లూ ఇచ్చేందుకూ, చికిత్స అందించేందుకూ వచ్చినవారిని సైతం హతమారుస్తుంటే ఈ దేశాల్లో ఎవరికీ నోరు పెగల్లేదు. ఇప్పటికీ వాటి వైఖరి పెద్దగా మారినట్టు కాదు. ఎందుకంటే... ఊచకోత సమర్థనీయం కాదంటూనే ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నదని ఎప్పటిలా మర్కట తర్కానికి దిగుతున్నాయి. 2023 అక్టోబర్ 7న పాలస్తీనాపై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది మొదలు పాశ్చాత్య దేశాలు ఈ వాదనే చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి 1,200 మంది ఇజ్రాయెల్ పౌరుల్ని కాల్చిచంపి, 251 మందిని అపహరించుకు వెళ్లినప్పటి నుంచీ ఇజ్రాయెల్ ప్రతీకారం మొదలైంది. ఆత్మరక్షణ చేసుకునే హక్కు ప్రతి దేశానికీ వుంటుంది. కానీ దానికుండే పరిమితి మాటే మిటి? ఎన్ని నెలలపాటు బాంబుల వర్షం కురిపిస్తే... ఎన్ని వేలమందిని చంపితే ఆత్మరక్షణ చేకూరు తుంది? 2,000 పౌండ్ల (907 కిలోల) బంకర్ బస్టర్ బాంబులు ఒక చిన్న ప్రాంతమైన గాజాపై ప్రయోగిస్తుంటే, ఆ దాడుల్లో వేలాదిమంది అమాయక పౌరులూ, ముఖ్యంగా పిల్లలూ, స్త్రీలూ చని పోతుంటే ఎవరూ మాట్లాడలేదు. ఇజ్రాయెల్ దళాలు మూడు నెలలుగా గాజాను పూర్తిగా దిగ్బంధించి అక్కడికి అంతర్జాతీయ సహాయ బృందాలు అడుగుపెట్టకుండా పహారా కాస్తున్నాయి. తామే ఆ సాయాన్ని అందిస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. అదెంత బూటకమో తరచూ మీడియాలో వస్తున్న కథనాలే చెబుతున్నాయి. రోజుల తరబడి ఆహారం, మంచినీరూ లభించక వేలాదిమంది మృత్యుముఖంలో వున్నారని ఆ కథనాలు వివరిస్తున్నాయి.ఆకలికి తాళలేక వాహ నాల వెంబడి పరుగులు తీస్తున్నవారిని కూడా నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపిన ఉదంతాలు వెలుగులో కొచ్చాయి. చివరకు అమెరికా%–%ఇజ్రాయెల్ సహాయ బృందాలను పర్యవేక్షించే చీఫ్ జేక్ ఉడ్ ఆ బాధ్య తల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ బృందాల సాయమంతా కూడా ఇజ్రాయెల్ అధీనంలోని దక్షిణ గాజాలో నాలుగు శిబిరాల ద్వారా మాత్రమే అందుతోంది. సాయం కావాల్సిన వాళ్లు కిలోమీటర్ల దూరం నడిచిపోవాల్సి వస్తోంది. ఉత్తర గాజాకు ఆ మాత్రం సాయం కూడా లేదు.నదురూ బెదురూ లేకుండా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండపై సంపన్న రాజ్యాలు ఇప్పుడే ఎందుకు మాట్లాడుతున్నాయి? ఒక నెత్తుటి హెూమానికి తాము మౌన సాక్షులుగా మిగిలిపోయా మన్న నింద పడకూడదని, తమ చేతులు కూడా నెత్తుట తడిశాయని చరిత్రలో నమోదు కారాదని అవి తహతహలాడుతున్నాయి. ఈ దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు ఎడాపెడా సైనిక సామగ్రి తరలించినవే. కోట్లాది డాలర్లు కుమ్మరించినవే. భద్రతా మండలిలో దాన్ని సమర్థించినవే. ఇప్పుడు బ్రిటన్ ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధిస్తామని ప్రకటించింది. కొనసాగుతున్న వాణిజ్య చర్చలను నిలుపుదల చేసింది. పాలస్తీనా ఏర్పాటు అంశంపై వచ్చే నెలలో సౌదీ అరేబియాతో కలిసి సదస్సు నిర్వహించ నున్నట్టు ఫ్రాన్స్ ప్రకటించింది. ఇవి నిజానికి కంటి తుడుపు చర్యలు. కానీ ఈమాత్రం చర్యలు కూడా సమ్మతం కాదంటోంది ఇజ్రాయెల్. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు పరోక్షంగా హమాస్ బలపడేందుకు దోహదపడుతున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఇప్పటికి 594 రోజులుగా ఏకపక్షంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న నరమేధానికి ఇంతవరకూ 61,700 మంది మరణించగా, అందులో 20,000 మంది పసివాళ్లని అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద కన్నుమూసిన వారెందరో ఇంకా తెలియలేదు. వేలాదిమంది పిల్లలు అనాథలుగా మిగిలిపోగా, మరిన్ని వేలమంది పిల్లలు కాళ్లూ చేతులూ పోగొట్టుకుని వైద్యసాయం సక్రమంగా అందక రోదిస్తున్నారు.ఈ మారణహెూమానికి ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రోజుల తరబడి ధర్నాలు సాగాయి. పాశ్చాత్య దేశాల్లో పాలస్తీనా ప్రధాన చర్చనీయాంశమైంది. కానీ ఇవేవీ ఇజ్రా యెల్‌నుగానీ, దానికి అండగా వుంటున్న సంపన్న రాజ్యాల పోకడలనుగానీ మార్చలేకపోయాయి. ఇజ్రాయెల్ వాణిజ్యంలో మూడోవంతు వాటా యూరప్ దేశాలదే. ఆ దేశాలు తల్చుకుంటే, చిత్త శుద్ధితో ఆంక్షలు అమలు చేస్తే ఇజ్రాయెల్ మనుగడ ఇబ్బందుల్లో పడుతుంది. మొదటి నుంచీ అండగా ఉంటున్న అమెరికా ఆ దేశాలతో చేతులు కలిపితే దాని పరిస్థితి మరింత దిగజారుతుంది. కనీసం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆదేశాలను పాటిస్తే ఇజ్రాయెల్‌కు ఊపిరాడదు. కానీ అవి నిజంగా అంత పని చేస్తాయా? అసలు ఇజ్రాయెల్‌లోనే నెతన్యాహూపై తీవ్ర వ్యతిరేకత బయల్దేరింది. ఇప్పుడు ఆయన్ను సమర్థించేవారు 25 శాతం మించరని చెబుతున్నారు. ఇజ్రాయెల్‌ను ఏమాత్రం తక్కువ చేసినా అది ఇరాన్‌కు బలం చేకూరుస్తుందన్న భయం పాశ్చాత్య దేశాలకుంది.ఆ దేశాల్లో రెండో ప్రపంచ యుద్ధానంతర రాజకీయాలన్నీ ఇజ్రాయెల్‌తో ముడిపడి వున్నాయి. దాన్ని తెంచుకోవటమంటే ఒక కొత్త ఒరవడికి తెరతీయడమే. అంత సాహసం చేయలేక కంటితుడుపు చర్యలు ప్రకటించాయి. కానీ ఇప్పటికే సమయం మించిందని ఆ దేశాలు గ్రహిస్తే మంచిది.

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

కడప: దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది.

2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదు.

మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది.

# ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం



మొదటిపేజీ తరువాయి

కడప: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ... కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు.

" అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం.

విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు.

రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం

"ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు- సబితా

మొదటిపేజీ తరువాయి

ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరూ–మన బడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి...మా హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నాడు. ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా?. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారు. రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు." అంటూ సబితా మండిపడ్డారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు– తెలిపారు. అడ్డుదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు– గుర్తించినట్లు– చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ ప్రక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప..

## స్ట్రీట్ ఫైట్ చేయదు: ఈటల రాజేందర్

- తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.
- భాజపా స్టేట్ ఫైట్ చేస్తుంది కానీ స్ట్రీట్ ఫైట్ చేయదుబీ నీచ రాజకీయాలు భాజపాకు అలవాటు కాదు.
- కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు, తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మళ్లీ మోసపడ్డారు.



**హైదరాబాద్:**
**తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు.**

భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. "భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోంది. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలి. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతా" అని ఈటల తెలిపారు."భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

## ప్యాకేజీ లభిస్తే..బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై–పోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు– బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు– అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

## కవితలో ఇంత ఆవేదన ఉందనుకోలేదు.. త్వరలోనే ఆమెను కలుస్తా

మొదటిపేజీ తరువాయి

చిట్ చాట్‌లో మాట్లాడిన దానికి పార్టీ ఎలా షోకాజ్ నోటీసులు ఎలా ఇస్తాము. టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పనిచేశాం. .ఒక బీజేపీతోనే మేము కలిసి పనిచేయలేదు. రాజకీయాల్లో ప్రకంపనలు సహజం. చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశాం. మా పార్టీ మొదటిది కాదు , చివరిది కాదు. పార్లమెంట్ లో కరుణానిధి, అళగిరి, కనిములి ఫ్యామిలీ రాజకీయాలు చూశాం.

సమస్యలు త్వరలోనే ఖచ్చితంగా సద్దుమణుగుతాయి. ఒక్క బీజేపీతో మాత్రమే పని చేయలేదు. బీజేపీతో కలిసి పనిచేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునేవాళ్ళం ' అని వ్యాఖ్యానించారు.

# 31న చలో హైదరాబాద్ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

● జర్నలిస్టులకు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి పిలుపు

**జనసముద్రంన్యూస్,ఉమ్మడి ఖమ్మంజిల్లాప్రతినిధి:**

ఖమ్మం మే29: ఈనెల 31న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో జరిగే టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్ ) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు.టియుబ్ల్యు జే (టి జే ఎఫ్ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టుల కృషి మరువలేని దాన్ని, జర్నలిస్ట్ యూనియన్ గాం ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు లో పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగా పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, శ్రీధర్ శర్మ, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కత్రిషా అశోక్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు,నాయకులు పోన్నె బోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, మోహన్ ,సాయి, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా టేకు కలప పట్టివేత



● రెండు వాహనాలు స్వాధీన

**జనసముద్రం వెంకటాపురం మే 29:**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధి ఆలుబాక ప్రధాన రహదారిపై అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న రెండు వాహనాలను అటవీ అధికారులు గురువారం వేకువజామున పట్టుకున్నారు. చత్తీస్గఢ్ అటవీ ప్రాంతాల నుండి అక్రమంగా టేకుకలపను తరలిస్తున్నారనే సమాచారం మేరకు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుద్దపల్లి వంశీకృష్ణ నేతృత్వంలో సెక్షన్, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది సహాయంతో గాలింపు చేపట్టి, రెండు పికప్ వాహనాలను ఆలుబాక వద్ద అడ్డగించారు. దీని విలువ సుమారుగా రూ. 6.5 లక్షలు ఉంటుందని అంచనా. రెండు వాహనాలు సీజ్ చేసి, కలపను వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమం లో ఆలుబాక సెక్షన్ ఆఫీసర్ చంద్ర మోహన్, ఎదిర సెక్షన్ ఆఫీసర్ జయ సింగ్, ఇతర బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి చర్యలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపడతామని ఎఫ్.ఆర్.ఓ వంశీకృష్ణ తెలిపారు.

# మండల కాంగ్రెస్ లో భగ్గుమన్న ( పాత , కొత్త ) వర్గ పోరు

హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గాల పోరుమండల కాంగ్రెస్ లో భగ్గుమన్న వర్గ పోరు పబ్లిక్ లో కొట్టుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గ నాయకులు కూతవేటు దూరంలోనే పోలీస్ స్టేషన్ పట్టించుకోని పోలీసులు అధికార పార్టీ నాయకులనా? లేక ఇరు వర్గాల పెద్దలు కేసులు చేయొద్దని చెప్పారా ? అందుకే లిపోలీస్ లు జోక్యం కలగా చేసుకోకుండా ఉన్నారా ? మరి ఈ వర్గ పోరు ఎక్కడికి దారితీస్తుందో? ప్రాణాలు తీసుకున్న పట్టించుకోరా అని పోలీస్ ల పైన మండిపడుతున్న పలువురు నాయకులూ ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గ పోరులో మండలానికి చెందిన ఇరువురు కాంగ్రెస్ నాయకులు కొట్టుకున్న సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సోషల్ మీడియాకు సంబంధించిన విషయంలో ఇల్లందకుంట మండల ఎన్.ఎస్. యు.ఐ అధ్యక్షులు పసునూటి అన్వేష్ పై, భోగంపాడుకు చెందిన సామాల రాజిరెడ్డి, బత్తుల మల్లేష్, భాస్కర్ లు దాడి చేయగా, అన్వేష్ పెదవి పగలడంతో పాటు తలపై ఒంటిపై బలమైన



గాయాలు కాగా హుటా హుటిన అతనిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించడం జరిగిందని, అతని పై పెదవికి ఒక కుట్టు పడిందని, తలపై ఒంటిపై తీవ్ర గాయాలయ్యాయని అతని స్నేహితులు తెలిపారు. హుజురా బాద్ నియోజకవర్గంలో ప్రణవ్, బల్మూరి వర్గాల మధ్య వర్గ పోరుతో కాంగ్రెస్ పార్టీ ఉందని, ప్రణవ్ బాబు బల్మూరి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అణిచివేతకు గురి చేస్తున్నారని పలువురు బల్మూరి వర్గ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు. ఆ మధ్యనే ప్రణవ్ బాబు సమక్షంలోనే బల్మూరి వర్గ కాంగ్రెస్ నాయకులు




కార్యకర్తలు బాహాటంగానే ప్రణవ్ బాబును ఇదే విషయమై ప్రశ్నించడంతో కొంత గొడవకు దారి తీయగా ప్రణవ్ బాబు కలగజేసుకుని వారికి సర్ది చెప్పడంతో గొడవ సర్దుమనిగింది. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించి కాంగ్రెస్ నాయకుల మధ్య సయోధ్య కుదురుస్తేనే పార్టీకి బలం చేకూరుతుందని లేకపోతే హుజరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి గా ఎస్. రాజు

● "అభినందనలు" తెలిపిన "టీ" జిల్లా అధ్యక్షుడు యం. ఏ. ఖాద్రి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 మే**



టీ (తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ



సిరిసిల్ల డీఈవో గా ఎస్ రాజు

సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి గా ఎస్. రాజు గారికి (కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి) రాజన్న సిరిసిల్ల అదనపు జిల్లా బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. అతి త్వరలో వారు జాయిన్ అవుతారని ఎం.ఏ.ఖాద్రీ, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తెలిపారు. వారు కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి గా పని చేస్తూ రాష్ట్రంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. రాజన్న సిరిసిల్లలో కూడా ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో జిల్లా విద్యాశాఖ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా చేస్తానన్నారని యం. ఏ. ఖాద్రీ తెలిపారు. .

# ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.29) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం,చట్ట పరిరక్షణ కోసం మే 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల



అంజయ్య పిలుపునిచ్చారు.గురువారం రోజున భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ధర్నాను జయప్రదం చేయాలని కూలీలతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాల కోసం,రోజు కూలీ ఆరువందల కోసం,చట్టంలో ఉన్న హామీలు అన్ని అమలు చేయాలని, వేతనాలు వారం వారం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపు అనగా 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి చట్టాన్ని పరిరక్షించుకోవాలని అంజయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కళ్లెం లక్ష్మీనరసయ్య, వ్యవసాయ కూలీలు బోడ అంజయ్య, గంటెపాక బాలయ్య,పసునాది కిష్టయ్య, బోడ ఉపేంద్ర, గంటపాక అంజమ్మ, పసనాది లక్ష్మి,చిట్యాల యాదమ్మ, పసనాది లావణ్య, సురపంగా రేణుక, వడ్డే ఆగమ్మ, గడ్డం జయమ్మ, పసునాది మనమ్మ, పల్లపు లక్ష్మి, కళ్లెం సోలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏసీపి కి సన్మానం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 29**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఏసిపి మాధవి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ..ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ మాధవి మేడం హుజురాబాద్ సీఐ గా పనిచేస్తున్న సమయము లో కరోనా విపత్కర పరిస్థితుల్లోప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల మన్నన ను పొందారు .సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొంటూ శాంతిభద్రత ల ను కంట్రోల్ చేసినారు. వారు గతంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, కూరపాటి రామచంద్రం, ఇప్ప కాయల సాగర్, అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# 2 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

● కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్

**వెల్దండ,మే,30(జనసముద్రం న్యూస్)**



మండల పరిధిలోని కల్యాణ వాగు తండా కు చెందిన ఆర్.కోంటి అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలు సుకున్న కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మె ల్యే కసిరెడ్డి ప్రభుత్వం నుండి 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి శంకర్ నాయక్ అందజేశా రు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడు తూ 2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబం రుణపడి ఉం టుందని అన్నారు. ఎల్ఓసి చెక్కును బాధితు రాలికి నిమ్స్ ఆస్ప త్రికి వెళ్లి శంకర్ నాయక్ అంద జేశారు.

# ఈనెల 31న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి వరంగల్ లో ఘన స్వాగతం పలకాలి,,, జే, పి లత మాదిగ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఎంఎస్, మరియు ఎంఎస్పి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అధ్యక్షతగా ఎంఎంఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక అధ్యక్షత న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా సమైక్య జాతీయ నాయకురాలు.జే పి లతా మాదిగ , రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కి వారు చేసిన సేవలను దేశం గుర్తించి అత్యున్నతమైన పద్మశ్రీ అవార్డు ఈనెల 27 అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా పద్మశ్రీ



తీసుకొని మొట్టమొదటిసారిగా ఓరుగల్లు గడ్డమీద ఈనెల 31 వ తారీకున ఢిల్లీ నుండి వరంగల్ కు వస్తున్న సందర్భంగా వారికి ఘనమైన స్వాగతం పలకడం కోసం జిల్లాలోని ప్రతి మాదిగ పల్లె నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మరో అతిథి గీతా మాదిగ, పాల్గొని మాట్లాడుతూ జాతి ఆత్మ గౌరవం తెచ్చి దేశ మాదిగలను గుర్తించేలా తీర్చిదిద్దిన ఇదే మా ఉద్యమ సూర్యుడు మందకృష్ణ మాదిగ కి జాతి మొత్తం రుణపడి ఉంటుంది, కాబట్టి జాతి మొత్తం వారిని సన్మానించుకోవడం స్వాగతం పలకడం మాదిగ ప్రజలు వాళ్ళ కర్తవ్యం గా భావించి ఈ నెల 31న వరంగల్ కు స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా. జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణమ్మ మాదిగ ,బోడ సుమిత్ర ,మంద సావిత్ర, గుండెల సరిత , కోళ్ల చంద్రకళ , గుంటుక రేణుక ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో తరలివెళ్లిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధ. మే 30**



కూకట్పల్లి నియోజకవర్గం ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్న జైహింద్ యాత్ర మరియు సభ కార్యక్రమానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఆర్థిక సహాయం...

**వెల్దండ,మే,30(జనసముద్రం న్యూస్)**

పోతేపల్లి గ్రామానికి చెందిన కొంటి లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు,ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు,అనంతరం కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు,లింగమ్మ మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో యువ నాయకులు మార్కండేయుడు, శివ, చిన్న జంగయ్య, సైదయ్య, రాములు,శ్రీకాంత్, కృష్ణయ్య, అంజి,తదితరులు పాల్గోన్నారు...



# రైతుల అభివృద్ధి చెందడానికి మద్దతు ధర పెంపు

- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి
- మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**జనసముద్రం, మహేశ్వరం ప్రతినిధి:**
14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు రంగారెడ్డి రూరల్ జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి 14 రకాల పంటలకు బుధ వారం క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచినందుకు ప్రధానమంత్రి మోడీ కి అభినందనలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వా అని ఆయన అన్నారు . భారతదేశ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధిపై ఆధారపడి ఉన్నదని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని



రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు .రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతోపాటు వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు . ప్రధానంగా తెలంగాణలో వరి ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు . ప్రతికి క్వింటాలకు 589 రూపాయలను వడ్లకు క్వింటాలకు 69 రూపాయలు జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు వేరుశనగ క్వింటాలుకు480 రూపాయలు మొక్కజొన్న క్వింటాలకు175 రూపాయలు ఇలా రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు ప్రధానంగా తెలంగాణలో వరి ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు . క్వింటాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాండిచ్చేరి కిసాన్ మోర్చా ఇంచార్జ్ పాపన్న గౌడ్ మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ అటల్ బిహారీ వాజ్పేయి వ్యవసాయ క్షేత్ర నిర్వాహకులు, హరిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నిరంజన్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేష్ గౌడ్ గుంత లక్ష్మయ్య బిజెపి మండల అధ్యక్షుడు యాదేశ్ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# డివి నాయక్ అకాడమీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- విద్యార్థి కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి కార్తిక్ డెడ్ బాడీ ఉన్న మార్చరీ ముందు ధర్నా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 29**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డి వి




నాయక్ అకాడమీ నిర్లక్ష్యం కారణంగా మరణించిన కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్తీక్ మృతదేహం ఉన్న మార్చరీ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి వి నాయక్ అకాడమీ విద్యార్థులకు సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడం వల్లే కార్తీక్ విద్యుత్ షాక్ తో మరణించాడని మండిపడ్డారు.. పేద విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యుత్ మెయిన్ లైన్ పక్కనే అకాడమీ ఏర్పాటు చేసిందని తెలియజేశారు విద్యార్థి మృతి చెందగానే పారిపోయిన డివి నాయక్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఇలా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డివి నాయక్ అకాడమీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి,జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు మురళి శరత్ మహేష్ వినోద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారుం

# చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ ఎస్సై ఎస్.కె యూనస్ అహ్మద్ అలీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 29**
హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామములో చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ ముగింపు కార్యక్రమం వారి తండ్రి ,తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించనైనది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ ఎస్సై ఎస్.కె యూనస్ అహమ్మద్ అలీ మాట్లాడుతూ పోతిరెడ్డి పేటలో చందుపట్ల



వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గ్రామానికి గర్వకారణం అన్నారు.క్రీడలు యువత శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతూ, మానసికంగా ఎదిగి వారిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి దోహదపడమే కాకుండా, వారు సమాజంలో ఒక ఉన్నతమైన పౌరులుగా ఎదగడానికి తోడ్పడతాయని తెలిపినారు.నేటి యువకులే రేపటి భావితరానికి పునాదిగా ఉపయోగపడే విధంగా క్రీడలు తీర్చిదిద్దుతాయని అభిప్రాయపడినారు.అదేవిధంగా యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు..కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, మాజీ ఉప సర్పంచులు చెన్నోజు భద్రయ్య, సందుపట్ల రాజేందర్, గ్రామ పెద్దలు సందుపట్ల రాజమౌళి, మంతెన సురేందర్ , మంతెన శ్రీనివాస్, నందిపేట పరమేశ్వర్ మామిడి రమేష్ దేవు నూరి కిరణ్, బైరెడ్డి రాజిరెడ్డి ,పోచంపల్లి శ్రీనివాస్, కొండబోయిన సారయ్య, పోచంపల్లి రాజు ,పోగు సమ్మయ్య, కంకణాల వెంకటేష్ ,జూపాక కన్నయ్య,కంకణాల కొమురయ్య, గూళ్ల శ్రీనివాస్ మరియు టీమ్స్ కెప్టెన్లు బో ల్లవేణి రాజు, బోళ్ల ప్రశాంత్ ,కంకణాల అంజి, తమ్మ ప్రదీప్ ,రాచర్ల సుమన్, బన్నీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# మట్టిలో మాణిక్యానికి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ డాక్టరేట్ పట్టా

- పెళ్ళిఅయితే అక్కడే మహిళల జీవితాలు ఆగిపోకూడదు అని చదువుతో నలుగురికి చాటిచెప్పిన ఝాన్సీరాణి శ్రీరాముల
- చిర్రగూడూర్ గ్రామానికి చెందిన మహిళకు డాక్టర్ రేట్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.29) జనసముద్రం న్యూస్**
అడ్డగూడూర్ మండలం చిర్రగూడూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్యల మొదటి కూతురు ఝాన్సీరాణి శ్రీరాముల కు ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో పార్మాసి డిపార్ట్మెంట్ లోని ఎనలైటికల్ మెథడ్, డెవలప్మెంట్ అండ్ వాల్యిడేషన్ ఆఫ్ యాంటి క్యాన్సర్ అండ్ యాంటీ హైపర్ టెష్షన్ డ్రగ్స్ బై యూజింగ్ యు పి ఎల్ సి, హెచ్ పి ఎల్ సి, ఎల్ సి ఎం ఎస్,/ఎంఎస్ లో డాక్టరేట్






పొందడం జరిగింది.ప్రొపేసర్ శివరాజ్ పర్యావేక్షణలో పరిశోధన (రిసెర్చ్)చేయడం జరిగింది.గత 5 సంవత్సరాల కాలంలో పలు పరిశోధనలు (రిసెర్చ్) విజయవంతం కావడంతో నిన్నటిరోజున హెచ్ వోడి ప్రొపెసర్ రమేష్,ప్రొపేసర్ మాధవరెడ్డి, ప్రొపేసర్ జ్యోతిల చేతుల మీదుగా పిహెచ్ డి డాక్టరేట్ పట్టాను పొందడం జరిగింది. కుటుంబ సభ్యులు భర్త మందుల అమృతం,కుమారుడు మందుల రోషన్.2012 వ సంవత్సరంలో వివాహం అయిన తర్వాత తన భర్త మరియు తల్లిదండ్రుల సహాకారంతో వారి అండదండలతో కుటుంబాన్ని ఒక చేతులో మోస్తూ మరోక చేతిలో పిహెచ్ డి పట్టాను పొందాలనే ధృడ సంకల్పంతో కుటుంబలో ఎన్ని ఆటుపోటూలు ఎదురైన చదవాలనే కోరిక ముందు అవన్ని పటాపంచలై,నేడు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ లో పిహెచ్ డి డాక్టరేట్ పట్టాను పొందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మండల ప్రజలు యువత,ప్రజా ప్రతినిధులు ఝాన్సీరాణికి శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలోని యువత కూడా చదువులో ఝాన్సీ రాణిని ఆదర్శంగా తీసుకోని చదువులో ముందుకు సాగాలని మండల ప్రజలు కోరారు.

# టాయిలెట్లు కడుగుతే తప్పేంటి అన్న యస్ సి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి తొలగించాలి.

- మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేనుకుంట్ల కుమార్




**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 మే**
తెలంగాణ గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఒక వీడియో లో మాట్లాడుతు గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు కడిగితే తప్పేంటి, వారి రూమ్ లు వారే క్లిన్ చేసుకోవాలి, వారి బట్టలు వారే ఉత్కోవాలి, ఎవరచ్చి చేస్తారు వారేమైన పై కులం నుండి వచ్చారా.. అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి గారిని తన విధుల నుండి తప్పించాలని మాదిగ హక్కుల దండోరా "డిమాండ్" చేస్తుంది. యస్ సి గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే మీరు గురుకుల పాఠశాలలకు సెక్రటరీ గా ఉన్నారు అన్న విషయాన్ని మర్చిపోవద్దు అని అన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యస్. సి, యస్. టి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగ స్థానాల్లో గౌరవ ప్రదంగా ఉండాలని చదువు ద్వారానే ఒక సామాన్యుడు అసామాన్యుడు గా మారి సమాజంలో గౌరవం పొందుతాడని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలతో లక్షలాది రూపాయలు వెచ్చించి గురుకుల పాఠశాలలు కట్టించి వేలాది రూపాయల జీతాలు ఇస్తూ మిమ్మలను నియమిస్తే మీరు ఇలా మా గురుకుల విద్యార్థుల పట్ల అత్యంత అవమానకారంగా మాట్లాడడం బాధాకరం అన్నారు. యస్ సి గురుకుల పాఠశాలలో సొసైటి సెక్రటరీ గా యస్ సి సెక్రటరీని మాత్రమే నియమించాలని మాదిగ హక్కుల దండోరా "డిమాండ్" చేస్తుంది.

# ఇంజనీరింగ్ కళాశాల బి కేటగిరి సీట్లను ఆన్ లైన్ విధానం ద్వారా నింపాలి,ఇంజనీరింగ్ ఫీజులు పెంచోద్దు

- పచ్చిమట్ల వంశీ గౌడ్ బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.29) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి కేటగిరి సీట్లను ప్రభుత్వమే ఆన్లైన్ విధానం ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయాలని బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో కుమ్మక్కై లక్షలాది రూపాయల డబ్బులను దర్జాగా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ ల పేరు మీద దోచుకుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని మండిపడ్డారు.బడుగులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్షగా మారిందని ఎద్దేవ చేశారు.బడుగు బలహీన వర్గాలకు ఇంజనీరింగ్ విద్య అందాలంటే ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికి వెంటనే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు ఉన్నత విద్యా మండలి వెంటనే బి కేటగిరి సీట్ల విషయంలో జోక్యం చేసుకోవాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు సైనికులు లాగా పనిచేయాలి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి భూక్య వెంకటేష్
- గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కమిటీల ను నియామకం చేపట్టాలి



- ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్
- మహబూబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29**
మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ కార్యవర్గ సమావేశాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేయాలని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకుడు పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కొనియాడారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ను జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూలు మంజూరు చేసినందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కి మరియు రేవంత్ రెడ్డి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది మరియు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులకు జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు గార్లపాటి సాయి తేజ, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు చాగంటి సందీప్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, విజయ్, బుడిగ వెంకటేశ్వర్లు, అల్లం గణేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఉబ్బేపల్లి శ్రావణ్, వెలుగుల భాస్కర్ యాదవ్, అభి చౌదరి, కొట్టం రాము, కొట్టం చరణ్, ఆవుల సురేష్ యాదవ్ రాజేష్, మహబూబాబాద్ జిల్లా మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు యువత పాల్గొన్నారు

# డాక్టర్ ముఖ్య మురళి నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29**
మహబూబాబాద్ జిల్లా హైదరాబాద్ కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్థానంలో మహబూబాబాద్ జిల్లా యువ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ అనుచరుడు ధారావత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబ సమేతంగా హనుమాన్ దేవస్థానంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య మురళి నాయక్ కి మంత్రి పదవి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి మంత్రి పదవి ఇవ్వాలని హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు..



# అక్రమ నిర్మాణాలను తొలిగించండి



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 29 మే 2025:- మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ స్థలంలో నిర్వహించే వారపు సంత నందు నేను నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన గోడౌన్లను, షెడ్లపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన బి. వై. యస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది, అనంతరం బహుజన్ యువసేన బి వై ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు వారి ప్రాంతాలలో, చుట్టుపక్క గ్రామీణ రైతులు వారు సాగు చేసిన పంటలను, కూరగాయలను, వివిధ ఆహార వస్తువులను, రైతులకు సంబంధించిన పనిముట్లను అమ్ముకుని రైతుకు ఉపయోగపడే వ్యాపార కేంద్రాలుగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం వారు ప్రభుత్వ స్థలాలను కేటాయించి, రైతులకు ఎక్కువ భారం కాకుండా కేవలం గేటు మాత్రమే వసూలు చేయిస్తూ వారపు సంతలను నిర్వహించడం జరుగుతుందని, మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలో, మున్సిపాలిటీ స్థలంలో నిర్వహిస్తున్న వారపు సంతలో, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా దళారులు వ్యాపారస్తులు వ్యాపారాలను నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం మరియు మునిసిపల్ యాక్ట్ ప్రకారం, వారపు సంత స్థలంలో ఎలాంటి పర్మినెంట్ నిర్మాణాలు గానీ, గోదాములు గాని నిర్మించరాదని నియమ నిబంధన కలిగి ఉందని, కానీ మదనపల్లి వారపు సంత స్థలంలో కొంతమంది వ్యాపారస్తులు మరియు దళారులు సొంతంగా పెద్ద పెద్ద షెడ్లను, పెద్ద పెద్ద గోదానులను నిర్మించడమే కాకుండా, వాటికి విద్యుత్ మీటర్ కనెక్షన్లు కూడా అక్రమంగా తీసుకుని వ్యాపారాలు నిర్వహించడమే కాకుండా, కొంతమంది అయితే ఆ షెడ్లను బాడుగులకు ఇచ్చి సొమ్ము చేసుకుంటూ మునిసిపల్ ఆదాయాన్ని దోచుకోవడమే కాకుండా చుట్టుపక్క రైతులకు అన్యాయం చేస్తున్నారని, కేవలం స్వల్ప మున్సిపల్ గేటును చెల్లించి, మునిసిపల్ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు బాడుగలను వసూలు చేయడం చాలా బాధాకరమని పునీత్ అన్నారు, అలాగే చుట్టుపక్క రైతులు వచ్చి వారు పండించిన పంటను వారి గిట్టుబాటు ధరకు అమ్ముకోవడానికి వీలు లేకుండా కొంతమంది మాత్రమే సంత స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టుకొని, వారు మాత్రమే వ్యాపారాలు చేసుకుంటూ రైతులకు తీవ్ర నష్టం కలగ చేస్తున్నారని, వీటిపై గతంలో ఉన్న సబ్ కలెక్టర్ గారు చర్యలు తీసుకొని, వెంటనే చేపట్టిన నిర్మాణాలను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసిన, వ్యాపారస్తులు దళారులు వారికి ఉన్న డబ్బు బలంతో అధికార బలంతో ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అయినా మున్సిపల్ స్థలాల్లో షెడ్లను నిర్మించి మున్సిపల్ స్థలాల్లో ప్రవేట్ వ్యక్తులు బాడుగలను వసూలు చేయడం ఏంటని పునీత్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని, ఏ అధికారి అవినీతికి పాల్పడి దళారులు వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదని పునీత్ త్ ఆవేదన వ్యక్తం చేశారు, కావున ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సంత స్థలాన్ని సందర్శించి, అక్కడ అక్రమంగా నిర్మించిన షెడ్లు గోడౌన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, అంతకి అక్కడ నిర్మించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు, వ్యాపారాలు చేసుకోవాలంటే పక్కనే కోట్ల రూపాయలతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న రైతు రైతు బజారు లో ఉన్న రూములను అధికారికంగా తీసుకొని వ్యాపారం చేసుకోవచ్చని పునీత్ అన్నారు, వారపు సంతలో ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అయితే చుట్టుపక్కల గ్రామీణ రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకొని, మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా, అలాగే నియమ నిబంధనలకు విరుద్ధంగా సొంత స్థలంలో నిర్మాణాలు చేపట్టి రైతులకు తీవ్ర నష్టం కలక్కుండా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏ అధికారులు అయితే షెడ్యూల్ నిర్మించుకోవడానికి పర్మిషన్లు ఇచ్చారో, ఏ అధికారులు అయితే చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారో వారిపై లోకాయుక్త కి వెళ్లి చర్యలు తీసుకునేలాగా పోరాటం చేస్తామని పునీత్ అన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు శ్రీనివాసులు, హరికృష్ణ, జిలాని, శ్రీనివాసులు, శశి కుమార్, వినయ్, నితీష్, బ్రహ్మ, నిజాం భాష, బాలకృష్ణ, శశి, గౌతమ్, రాజేష్, దేవేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా ఉపాధి గుంత ఎక్కడ....?

- నా పేరుతో మంజూరైన ఉపాధి హామీ గుంత నాకు తెలియకుండానే గుంతపని పూర్తి...!
- ఉపాధి హామీ పనిలో జరుగుతున్న అవినీతిపైన ఓ మహిళ ఆవేదన
- పులిచెర్ల మండలం ఏపీవో గారికి మరియు ఎంపీడీవో గారికి ఫిర్యాదు



జనసముద్రం న్యూస్, మదనపల్లి, పుంగనూరు, 29 మే 2025:- పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలంలో ఉపాధి హామీల జరుగుతున్న అవినీతిపైన గతంలో పలు సోషల్ మీడియాలో మరియు పలు పత్రికలో వచ్చిన కూడా తీరుమారని పులిచెర్ల మండల ఉపాధి హామీ అధికారులు పోశంవారి పల్లి పంచాయతీ దిన్నిపాటి వారి పల్లి గ్రామానికి చెందిన ఓ ఒంటరి మహిళ ఉపాధి హామీ పథకంలో ఓ ఇంకుడు గుంతకు అప్లై చేయడం జరిగింది. కానీ ఆ గుంత మంజూరు అవడం మరియు ఆ మహిళలకు తెలియకుండానే ఆమె పేరు పైన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి సిబ్బంది గుంత కూడా పెట్టకుండానే చేతివాటంతో డబ్బులు నొక్కియడం జరిగింది. ఉపాధి హామీలో ఉపాధి గుంత కోసం అప్లై చేసి చాలా రోజులు అయిన కూడా ఇంతవరకు తనకు మంజూరు కాలేదని ఉద్దేశంతో తనకు తెలిసిన వారి ద్వారా విచారణ చేయగా, ఆమె పేరుతో ఉపాధి హామీ గుంత మంజూర అయి దానిపైన పని జరగకుండానే డబ్బులు తీసుకున్నట్టు కూడా జరిగింది అని తెలియడంతో ఆవేదనతో ఈరోజు పులిచెర్ల మండలం ఎంపీడీవో గారిని మరియు ఏపీవో కలిసి తన ఆవేదనను తెలియజేశారు. దయచేసి ఎంపిడిఓ, ఏపీవో మరియు పిడి గారు స్పందించి ఈ పులిచర్ల మండలంలో జరుగుతున్న ఉపాధి అవినీతిపైన పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.


## ముదిరాజ్ సీనియర్ నేత రామకోటయ్య ముదిరాజ్ కు ఘన నివాళి....





జనసముద్రంన్యూస్, మే 29 ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు కోమటి రామకోటయ్య అకాల మరణం వారి కుటుంబంతో పాటు ముదిరాజ్ జాతికి ఎంతో నష్టదాయకమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముదిరాజ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొర్నే వెంకట నారాయణ ముదిరాజ్ అన్నారు. గురువారం కైకలూరు నియోజకవర్గం చిగురుకోట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన మాట్లాడారు. రామకోటయ్య ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం తన కుమారుడు విష్ణువర్ధన్ ముందుకు పంపి ముదిరాజుల బంధువుల కోసం ఆయన అందించిన కుటుంబ త్యాగం మరువలేనిదని అన్నారు. జాతీయ అభివృద్ధిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ తరఫున ముదిరాజ్ సంఘ విభాగానికి అధ్యక్షుడిగా ఎన్నికైన కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ రాష్ట్రంలోని ముదిరాజుల సంక్షేమం కోసం, ఆ పార్టీ తరఫున విస్తృతంగా పర్యటిస్తూ, వైఎస్ఆర్సిపి ముదిరాజ్ బంధువులకు అండగా నిలుస్తూ రానున్న భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ముదిరాజుల ఆశాజ్యోతి గా ముందుకు పోతున్న విష్ణువర్ధన్ ముదిరాజ్ కు రాష్ట్రముదిరాజ్ మహాసభ సంఘం తోడుగాని ఇస్తున్నారు. ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు ముదిరాజ్ జాతి రత్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ యువ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ లు కూడా తమ ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు ముదిరాజ్, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రబొయిన వెంకయ్య ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి గువ్వల సైదయ్య ముదిరాజ్, సంఘ నాయకులు తూము శ్రీనివాస్ ముదిరాజ్, పుచ్చుకాయల శివశంకర్ ముదిరాజ్, భాను శేషగిరి ముదిరాజ్, పాము రవికుమార్ ముదిరాజ్, తిరుమల సత్యనారాయణ ముదిరాజ్, పేరే రామకృష్ణ ముదిరాజ్, మనీ మేల రాజేష్ ముదిరాజ్ ల తో పాటు 23 జిల్లాల నుండి పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు


GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS :: VIJAYAWADA

జనసముద్రంన్యూస్, మే 29, విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఓ ప్రకటనలో తెలియజేశారు.

## యోగ ఔనత్యాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలి జిల్లా కలెక్టర్ వెంటి సెల్వి, జాయింట్ కలెక్టర్ పి ధాత్రి రెడ్డి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 29 ద్వారకా తిరుమల, శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకంచేసి సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగ ఔనత్యాన్ని ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి చేరువవేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు.గురువారం ఉదయం శ్రీవారి కొండపై హరిత హొటల్ ప్రాంగణంలో కళ్యాణమండపం నందు 500 మంది స్వయం సహాయక సంఘాలు మహిళలతో యోగా అభ్యాసనాలు కార్యక్రమం నిర్వహించారు.ముందుగా స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలతో సూర్య నమస్కార యోగాసనాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యోగ అభ్యాసనాలు చేశారు. ఈ క్రమంలో జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి, ఆర్డీవో రమణ, సీఐ విల్సన్, ఎస్సై సుధీర్, సిబ్బంది,దేవాలయ అన్ని విభాగాల సిబ్బంది,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.


## ఘనంగా స్వర్గీయ ఎన్.టి.ఆర్. జయంతి వేడుకలు..

- స్వర్గీయ డా.ఎన్.టి.రామారావు కు నివాళులు అర్పించిన టిడిపి నాయకులు.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మే 29 వెంకటకృష్ణాపురం పురాణపాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో దేవుడిగా ఇప్పటికీ స్వర్గీయ డా. ఎన్.టి.రామారావు ఉన్నరంటే ఆయన ఖ్యాతి అజరామమని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు.డా. ఎన్.టి.ఆర్. విగ్రహానికి తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకట కృష్ణాపురం తెలుగుదేశంపార్టీ నాయకులతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణ పురం గ్రామం లో ఉపాధి హామీ శ్రామికులకు స్వీట్ మరియు డ్రింక్స్ పండచడం జరిగింది , ఈ కార్యక్రమంలో బొడ్డు అశోక్ ,తాడేపల్లి సత్యనారాయణ, బిరుదు గడ్డ నాగరాజు, గంజి బాలరాజు, బిరుదు గడ్డ వసంత రావు, మంద్రు దావీదు బొడ్డు చిన్న, వెంకటేశ్వర రావు, గుదే మోహన రావు, కార్యకర్తలుపాల్గొన్నారు

## ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెండ్



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 29 మే 25:- అన్నమయ్య జిల్లాలో ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ బుధవారం DEO శివప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. 10 పరీక్షల మూల్యాంకనంలో మార్కులు మొత్తం తప్పుగా పొందుపరిచారని గుర్రంకొండ జడ్పీ హైస్కూల్ చీఫ్ ఎగ్జామినర్ త్రినాధరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ రామసముద్రం జడ్పీ హైస్కూల్ ఎం.మోహన్, స్పెషలిస్టా వ్యవహరించిన రాయచోటి మోడల్ స్కూల్ పీడీ రేవతిలను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఏపీలో ఒక రోజు ముందుగానే పింఛన్ అందజేత



జనసముద్రంన్యూస్, మే29, అమరావతి : ఏపీ రాష్ట్రంలో పింఛన్ తీసుకునే వారికి శుభవార్త. ఎన్టీఆర్ భరోసా పింఛన్ను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఇవ్వనుంది. జూన్ 1న ఆదివారం కావడంతో మే 31న ఉ.7 గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేస్తారు. స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా 89,788 మందికి రూ.4 వేల చొప్పున పింఛన్ అందజేయనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై నెలకు రూ.35.91 కోట్ల అదనపు భారం పడనుంది.

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన షేక్ జానీ భాష



జనసముద్రంన్యూస్, మే 29, మాచర్ల కడప లో మూడవరోజు జరిగిన "కడప మహానాడు" కార్యక్రమానికి విచ్చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ 10వ వార్డు అధ్యక్షులు షేక్ జానీ భాషా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## మహానాడు లో ఎమ్మెల్యే జూలకంటి ని కలిసిన మాచర్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, మే 29, మాచర్ల కడప లో 3వ రోజు జరుగుతున్న "టీడీపీ మహానాడు" కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## కడప లో జరుగుతున్న టీడీపీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు





జనసముద్రంన్యూస్, మే 29, వెల్దుర్తి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం లోని అప్పాపురం అనే గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "టీడీపీ మహానాడు 2025" కార్యక్రమంలో చివర రోజు 29-05-2025న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), మరో సీనియర్ నాయకుడు బోయన చిన్న లింగయ్య, గంగన్నబోయిన కోటయ్య, షేక్ మహబూబ్ బాషా, బి.చిన్న కొండలు మరియు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుమార్తె ఫీజుకు వాసుపల్లి రూ.12000లు ఆర్థికసాయం

- రాష్ట్రంలో కుంటిపడిన విద్యా, వైద్యం పథకాలు...
- తన వర్గం అభివృద్ధి కోసం భ్రమరావతిలో మునిగి పోయిన బాబు
- చంద్రబాబుకు సీఎంగా కొనసాగే అర్హత లేదు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**జనసముద్రం న్యూస్, అల్లిపురం,విశాఖపట్నం, మే 29**

విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రదాతగా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం కార్యకర్త కుమార్తెకు రూ.12000 ఆర్థిక సాయం చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి సమక్షంలో గురువారం ఆ వార్డు బూతు ప్రెసిడెంట్ అంబటి అప్పలరాజు కుమార్తె స్రవంతి ఇంటర్లో చేరేందుకు రూ.12,000 ఫీజును తన సొంత నిధులిచ్చి ప్రోత్సహించారు. ప్రజలే కాదు కార్యకర్తలు కూడా దేవుళ్ళుగా భావిస్తూ ఓ పక్క పార్టీ బలోపేతం తో పాటు తన సేవ ను విస్తృతం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశంసలుఅందుకుంటున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలియాజేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి, తనయుడు జగన్మోహన్ రెడ్డి, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యాన్ని పేదలకు అందించారన్నారు. ఈ రెండు కల్పిస్తే ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధించవచ్చునన్నారు. కానీ ముఖ్యమంత్రిగా అందలం ఎక్కిన చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను, విద్యార్థుల్ని మోసం చేస్తే వారి తిరుగుబాటును కూటమి తట్టుకోలేదని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని జనసేన పవన్ కళ్యాణ్ కానీ బిజెపి కానీ అదరోహించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి నీ చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అవినీతిరహితంగా ప్రజల ఖాతాల్లో చేరవేసిన ఘనత జగనన్నదేనన్నారు. కానీ చంద్రబాబు కేవలం తన వర్గం చౌదరీలకు మాత్రమే బలోపేతం చేసే భ్రమరావతి నిర్మాణంలో మునిగిపోయారన్నారు. ఇక పేదలకు ఇచ్చిన హామీలు కానీ, రాష్ట్ర అభివృద్ధి వదిలి రెడ్ బుక్కు రాజ్యాంగం నడుపుతున్న నారా లోకేష్ ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి వర్గంపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఒక సంవత్సరం పాలనలోనే విసుగిపోయారని, వచ్చే వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల భరత్, ఎర్నిమాంబ టెంపుల్ చైర్మన్ లండా రమణ, వైసీపీ సీనియర్ నాయకుడు లింగం శ్రీను, సౌత్ చేనేత విభాగం అధ్యక్షురాలు కాకి పద్మ, 35వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి,39 వార్డు & బూత్ కమిటీ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్, 30వ వార్డ్ ఇంచార్జ్ దశమంతుల చిన్ని, దూడ అప్పారావు, సూరడా లక్ష్మణ్ రావు, వాసుపల్లి రాజు, చింతకాయల వాసు, గనగళ్ళ రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ హాస్టల్ ల డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి...

- బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకుల డిమాండ్..



**మిర్యాలగూడ పట్టణం.మే29.(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ హాస్టల్ ల డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు,ఇట్టి సందర్భంగా ఐక్య సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,మైనారిటీ సంక్షేమ వసతి గృహాల డైట్ బిల్లులను విడుదల చేసి గిరిజన వసతి గృహాల డైట్ బిల్లులను విడుదల చేయకపోవడం వలన వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందని గిరిజన సంక్షేమ వసతి గృహా అధికారులు వారి కుటుంబ సభ్యుల బంగారం తాకట్టు పెట్టి వారి సొంత ఇల్లులు బ్యాంకులలో తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి మరి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని అలాంటి అధికారులకు మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన బ్యాంకర్లు వారి ఆస్తులను వేలం వేయడం వలన వారికి చావు తప్ప మరొక మార్గం లేదన్నారు,ఇట్టి విషయంపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులు ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకి కలిసి విన్నవించినా ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు,కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారుల పెండింగ్ లో ఉన్న డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి సురేష్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇస్లావత్ సైదా నాయక్,ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్,ఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారుక్,తెలంగాణ ఉద్యమకారులు నీలకంఠ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతంగ మహా పీఠ నిర్మాణంతో మాదిగల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా లక్కిరెడ్డిపల్లి

- కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్
- మఠాలు మనుషులకు మంచి సంస్కారాన్ని నేర్పిస్తాయి
- కర్ణాటక మంత్రి మునియప్ప
- ఈ ప్రాంతంలో అగస్త్య మహర్షి నడిచినట్లు, రామలక్ష్మణులు తిరిగినట్లు చెప్పుకుంటారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం
- తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ
- 108 కుండమల రాజమాతంగి హోమ మహోత్సవం జరగడం చాలా పుణ్య కార్యక్రమం
- స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మే 29 ..**

శ్రీ మాతంగ మహా పీఠం నిర్మాణంతో దక్షిణ భారత రాష్ట్రాల మాదిగలకు అన్నమయ్య జిల్లాలో లక్కిరెడ్డిపల్లె కేంద్రంగా మారుతుందని కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటు వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు.జగద్గురు ఆది శంకరాచార్య శారదా లక్ష్మీ నృసింహ పీఠాధిపతులు స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి సంకల్పం మేరకు అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లెలోని దొర్రిచెరువు సమీపాన మాతంగ మహా పీఠ శిలా శాసన ప్రతిష్ట గురువారం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడుతూ తొలిసారిగా మాతంగ మహా పీఠం నిర్మాణం ప్రారంభం అయింది అన్నారు ఇతిహాసాలు అన్ని కులాలను సమానంగా చూశాయని మురుగన్ తెలియచేశారు. మాతంగ స్వామి సన్యాస దీక్ష, మఠ నిర్మాణానికి భూమి పూజకు ఆశీర్వాదం తెలిపిన స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయ విశ్వాసాలకు అతీతంగా జరిగిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ఆహార, ప్రజా సరఫరాల మంత్రి కె హెచ్ మునియప్ప మాట్లాడుతూ, మఠాలు ప్రజలకు సంస్కారం నేర్పిస్తాయని చెప్పారు. సరైన విద్యా బోధన సన్మార్గానికి మూలమని చెబుతూ,ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి, వేదాలు ఉపనిషత్తులు నేర్చుకునేవారికి, నేర్పించే పండితులకు మఠంలో ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు.కర్ణాటక హరిహరపుర దివ్యక్షేత్ర పీఠాధిపతి స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి ఆశీర్వచనం ఇస్తూ, విశ్వ శాంతి, సామరస్యానికి భారత సంస్కృతి మూలమని చెప్పారు. ఇతర సంస్కృతులకు భిన్నంగా, భారత దేశం ఏ మార్గాన వెళ్ళినా సత్యాన్ని అనుభవించవచ్చని చెప్పారు. ఇటీవల చోటు చేసుకుంటున్న ఆర్థిక అసమానతలు, అపనమ్మకం, శోషణ ప్రవృత్తిలను భారత సంస్కృతి నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు. మాతంగ మఠం అందరిదిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లెలోని దొర్రిచెరువు సమీపాన శ్రీ మాతంగ పర్వత సానువుల్లో అగస్త్య మహర్షి నడిచినట్టు, సీతారామలక్ష్మణులు తిరిగినట్టు ప్రజలు విశ్వసిస్తారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాతినిధ్యంతో 108 కుండముల రాజ మాతంగ దేవి హోమ మహోత్సవం కూడా నిర్వహించారు. సనాతన ధర్మంలో అన్ని కులాలకు సమ ప్రాతినిధ్యం ఉందని చెబుతూ జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి దామోదర రాజ నరసింహ, గన్నవరం భువనేశ్వర పీఠ పీఠాధిపతి కమలానంద భారతి మహాస్వామి, బ్రహ్మంగారి మఠం అచలానంద ఆశ్రమం విరజానంద స్వామి, మాతంగ మహా పీఠాధిపతులు మాతంగానందగిరి మహాస్వామి కూడా పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ఎమ్మెల్యే జూలకంటి,

**జనసముద్రం న్యూస్ మాచర్ల, మే 29,**

కడప గడ్డపై పసుపు సైన్యం పండుగ మహానాడు వేదికపై ప్రవేశపెట్టిన ఆరు శాసనాలు కార్యకర్తల ప్రగతి సోపానాలు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఓ ప్రకటన ఆయన మాట్లాడుతూ... కడప కేంద్రంగా మూడు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన మహానాడు ఎంతో అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఎటువంటి లోటు లేకుండా అన్నీ ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ - 2047 కు పిలుపునివ్వగా.., ఆయన సంకల్పం సఫలీకృతం అయ్యేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల అభ్యున్నటికీ ఆరు శాసనాలను ప్రవేశపెట్టారని వివరించారు. మాచర్ల నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి.., కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకుల



## కడప లో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న కారంపూడి టీడీపీ నేతలు





**జనసముద్రంన్యూస్, మే 29, కారంపూడి**

కడప లో జరుగుతున్న టీడీపీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి కి చెందిన పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. వారిలో పంగులూరి పుల్లయ్య , చప్పిడి రాము, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , కటికల అనిల్, రమేష్ మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు ఒంటిమిట్టలో యోగా ఆంధ్ర

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, మే 29:**

నేడు 30 తేదీన ఒంటిమిట్ట కోదండ రామస్వామి గుడి దక్షిణ ద్వారం గార్డెన్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో గౌస్ బాషా తెలిపారు జరగబోవు యోగాంధ్ర కార్యక్రమానికి అందరూ పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరూ కూడా తప్పనిసరిగా ఉదయం 05:30 ఏ ఎమ్ నకు హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము

## కారంపూడి నుండి "టీడీపీ మహానాడు" కి తరలి వెళ్ళిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మే 29, కారంపూడి**

గత రెండు రోజులు నుండి కడప లో జరుగుతున్న "టీడీపీ మహానాడు" కార్యక్రమంలో పాల్గొనేందుకు మూడవ రోజు మరియు చివరి రోజైన గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి నుండి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం తరలివెళ్లారు.

## ఉద్యమాలకు ఊపిరి కమ్యూనిస్టులే..

- పోరాటంతోనే సమస్య పరిష్కారం
- త్యాగధనులతో ప్రభుత్వం పరిహాసం
- సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్
- కుక్కునూరు మహాసభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని. వనజ, మన్నవ. కృష్ణ చైతన్య వక్తలు



**జనసముద్రం న్యూస్ కుక్కునూరు:మే 29**

ఉద్యమాలకు ఊపిరి ఒక్క కమ్యూనిస్ట్ లే అని, పోరాటంతో సమస్య పరిస్కారం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని. వనజ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కుక్కునూరులో మండల 16వ మహాసభ గురువారం స్థానిక చర్చి స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య, గిరిజన సంఘం అధ్యక్షుడు వరసా. పాపారావు అధ్యక్షతన జరిగింది. తొలుత కుక్కునూరు పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కాగా సమావేశ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సమేవేశంలో అక్కినేని. వనజ మాట్లాడారు. పేదల భూపోరాటం, పోడు భూమి,రైతు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కి ప్రజల, రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడి పలు సమస్యలు పరిష్కరించుకున్న ఘనత సీపీఐ పార్టీకే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. అలాగే రాష్టంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు 45 కాంటూరు లెవల్ లో నిర్మిస్తేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కాగా లక్షల ఎకరాలకు సాగు నీరు అంది పంటలు పండి మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు కోసం భూములతో పాటు సర్వం ఇచ్చిన త్యాగధనులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిహాసం అడుతుందని ఆరోపించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను యూనిట్ గా తీసుకొని ప్రతి నిర్వాసితుడికి ప్యాకేజి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. కాగా ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ. కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నీరుగారుస్తుందని వెల్లడించారు. దీపం పథకం క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందక గ్యాస్ సబ్సిడీ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన గ్రామాల్లో రహదారుల సౌకర్యం కల్పించాలని, ప్రతి గిరిజన గ్రామంలో అంగన్వాడీ కేంద్రంతో పాటు పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీస్తున్న క్రమంలో గిరిజనులు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ. మునీర్, పోలవరం నియోజక వర్గ ఇంచార్జి కారం. దారయ్య, కుక్కునూరు సమితి కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి, వేలేరుపాడు మండల సమితి కార్యదర్శి బాడిస. రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఐతా. సురేష్ బాబు, కూరాకుల. బాబురావు, మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి. రమణయ్య, రామవరం సర్పంచ్ పిట్టా. ప్రసాద్ మహిళా సంఘం నాయకులు కొన్నె. జయశ్రీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడుకు విచ్చేయనున్న పార్టీ కార్యకర్తల కోసం గువ్వల చెరువు దగ్గర అన్నదాన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ మే 29**

కడపలో జరుగుతున్న మహానాడు కు విచ్చేయనున్న వేలాదిమంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానుల కోసం గువ్వల చెరువు దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలతో పాటు కలిసి భోజనం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మదనపల్లె పీలేరు, రాయచోటి తదితర ప్రాంతాల నుంచి మహానాడుకు వస్తున్నటువంటి కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అందరికీ మంచి భోజనం ఏర్పాటు చేసినటువంటి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అందరూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో, గడికోట ద్వారకనాథరెడ్డి, మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 30,05.2025

# కూనవరం లో హెూల్కర్ మూడు వందల జయంతి

**అల్లూరి జిల్లా,ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది 29**

దూరదృష్టి గల సుపరిపాలకురాలిగా దార్శిక సేవ సంస్కృతి రక్షణలో వారి సేవలను స్మరిస్తూ పవిత్రమూర్తి అహల్య భాయి హెూల్కర్ 300 జయంతి సందర్భంగా ఈరోజు బిజెపి మండల పార్టీ ఘనంగా నిర్వహించడం అయినది

మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కర్ వంశపు రాని రాజమాత అహల్యాబాయ్ భర్త కుబేర్ యుద్ధంలో మరణించడం మాల్వా రాజ్యపు రాణిగా సింహాసనాన్ని అధిష్టానించడం 30 సంవత్సరాలు ఏకచక్రాతి పత్యంగా పాలన నైపుణ్యం మరియు సేవా నాయకత్వం ఇండోర్ సంపన్నమైన వ్యాపార సైనిక కేంద్రంగా ప్రత్యర్థుల దాడులను రక్తపాతం లేకుండా అణచి వేయడం వ్యూహాత్మక చతురత ప్రదర్శన కి పిరంగు కర్మాగారం సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించినది సనాతన ధర్మ పరిరక్షణ కొరకు మొగలాయిల కాలంలో ధ్వంసం అయిన కాశీనుంచి రామేశ్వరం దాకా అనేక దేవాలయాలను





పునరుద్దారించి కాశి విశ్వనాథ ఆలయం నిర్మాణం మహిళా సాధికారతకు ఆమె జీవితం తొలి మెట్టు సైన్యంలో మహిళలకు ప్రాధాన్యత వితంతు మహిళలకు వివాహాలు ఆమె ధైర్యం మహిళ నాయకత్వానికి ప్రేరణ దృఢమైన పాలన 30 సంవత్సరాలు వనరులు సంక్రమణ నిర్వహణ సామాజిక సమన్యాయం రోడ్లు జల సంరక్షణ విద్య దేశం యొక్క సంస్కృతి క చైతన్య పునర్జీవి0పచేయుట చారిత్రాత్మక కృషి చేసిన పుణ్య శ్లోకకు నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గుర్తించి వీర వనితకు గుర్తింపుగా ప్రభుత్వం శ్రీ శక్తి పురస్కారాన్ని ఇండోర్ విమానాశ్రయానికి అహల్య దేవి పేరు పెట్టడం వారి అడుగుజాడల్లో కేంద్ర ప్రభుత్వం లో ఉన్న నరేంద్ర మోడీ హాసయం కోసం పని చేస్తూ అహల్య బాయి 300వ జన్మదినంను దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు నోముల వెంకట రామారావు. గారూ జిల్లా నాయకులు నోముల సత్యనారాయణ గారు మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ . ఎడ్ల వెంకన్న టి .వీరబాబు అంగర రామకృష్ణ అంగర నటరాజ్ శ్యామల వెంకటేష్ సోడే బుచ్చిరాజు శ్యామల నరసయ్య కే రంగారావు చర్చల వెంకటేశ్వర్లు కరక రమేష్ శ్యామల కేసయ్య హిమాం సాహెబ్ నాయకులు పాల్గొన్నారు

# చింతలపూడి మండలం కొవ్వూరుగూడెం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 29**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు కె.వి. యన్.ప్రభు కుమార్ , డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) ,ఏలూరుజిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి స్టేషన్ పరదిలో , చింతలపూడి మండలం లోనీ నాగిరెడ్డిగూడెం, కాంచనగూడెం, రేచర్ల , తలార్లపల్లి గ్రామము నకు చెందిన ఇస్లావతు కోటేశ్వర రావు , కాలబట్టుల కృష్ణ వేముల మురళి కృష్ణ దేశావతు లక్మి లు పరారీలో ఉన్న నిందితులను ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్




పి.భోగేశ్వర రావు గారు మరియు ఇస్తఫ్ ఏలూరు ఎస్.ఐ.ఎండ్.ఆరిఫ్అదుపులోకితీసుకొనిచింతలపూడి కోర్టు మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు రిమాండ్ విధించడమైనది!

అలాగే ఈ రోజు నవోదయం 2.0 కార్యక్రమము లో భాగంగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఔట్ పోస్ట్ ను ఇస్తఫ్ ఎస్ జి.పాండు రంగారావు గారి సమక్షంలో ప్రారంభించడమైనది!

ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు , ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# ఘనంగా పుణ్య శ్లోక అల్యాబాయ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలు

**రాయచోటి జనసముద్రంలో మే 29**

పుణ్య శ్లోక అహల్య బాయ్ త్రిషతాబ్ది జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి త్రిశ తాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం 31 మే 2025 వారి 3వ జయంతి సందర్భంగా నిర్వహిస్తూ ఆ మహాతల్లి గొప్పతనం అందరికీ చాటి చెబుతూ ఆమె జీవితం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఉద్దేశంతో ఎంత ఎంతో ఘనంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి

అన్నమయ్య జిల్లా రాయచోటి సాయి సుధా కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన హాల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రివర్యులు ఎల్ మురుగన్ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యస్లోకి రాణి అహల్యాబాయ్ హెూల్కర్ చిన్నతనం నుంచి చూపించినటువంటి ధీరోధారతా యుద్ధ నైపుణ్యత కాశీ నుండి కన్యాకుమారి వరకు దేవాలయాల పునర్నిర్మాణం కోసం ఆమె చేసినటువంటి కృషి , దేశం యొక్క ఆర్థిక ఉన్నతి కొరకు పలుచోట్ల గాట్ల నిర్మాణంచేపట్టిఎగుమతులుదిగుమతులనుప్రోత్సహిం చారని, అప్పటి కాలంలో ఆమె చేపట్టినటువంటి పలుకార్యక్రమాలకిప్రస్తుతంమోడీచేపడుతున్నటువం




టి అనేక కార్యక్రమాలకి సారు పేట చాలా దగ్గరగా ఉందని పలు అంశాలపై విపులంగా వివరించడం జరిగింది.

జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్మాట్లాడుతూ రాజ్యంలోసుస్థిర పరిపాలన కోసం అహల్యబాయ్ హెూల్కర్ చూపినటువంటి పరిపాలన దక్షత యుద్ధనీతి పలుచోట్ల ఘాట్లు నిర్మాణం ద్వారా వ్యాపార లావాదేవీలు పెంచడం మహిళల స్వావలంబన కోసమై ఆమె చేసిన కృషి చేనేత కార్మికుల కోసం వారు నేసినటువంటి చీరలు ఆమె స్వయంగా ధరించి ప్రచారం చేయడం ద్వారా వాళ్ళ అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడ్డారు ప్రస్తుతం మనం పీల్చుకున్నటువంటి మహేశ్వరం చీరలు ఆ కాలంలోఆమెమహిళల ద్వారా చేయించినటువంటివి అనిచెప్పడంఎంతోగర్వకారణం బా సతీసహగమనం అమల్లో ఉన్న సమయంలో అందరిని ఎదురొడ్డి బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ఆమె ఎంతగానో కృషి చేశారు శ్రీశైలంలో గంగా నూతిని ఏర్పాటు చేయడం వంటి మరెన్నో పుణ్య కార్యక్రమాలు ఆమె చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీమతి ఎం జకియా ఖానం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిస దేవానంద్ జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ మహిళా మోర్చా ఉపాధ్యక్షులు బాలజ్యోతి రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ రాయచోటి సీనియర్ నాయకులు రేపన శివప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ రాజు బిజెపి స్టేట్ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిండిబోయిన కృష్ణ యాదవ్, మరొక జిల్లా ప్రధాన కార్యదర్శికతత ఆకుల కృష్ణమూర్తి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ స్వామి మరియు నాయకులు బండి ఆనంద్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూపన్న బలం లక్షలాదిగా జనం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 29**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్డెవలప్మెంట్అథారిటీచైర్మన్ముక్కారూపానంద రెడ్డి అనతి కాలంలో లోనే రూపన్న బలం లక్షలాది జనంఅన్నచందంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని ఎవ్వరు ఎన్నడూ ఊహించని విధముగా తన బలాన్ని చాటుకుంటున్నారు

27,28 ,29, కడప మహానాడు పసుపు పండగ కు రూపన్న బలం లక్షలాదిగా జనం అన్న చందంగా రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి మొదటగా పెద్ద ఓరం పాడు పంచాయతీ సీనియర్ నాయకులు పెద్దఓరంపాడు గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాపూరు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, బోటు మీద పల్లె పంచాయితీ పోలినేని శివయ్య నాయుడు ఆధ్వర్యంలో, చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ నుండి ఎన్నారై టిడిపి సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలం నుండి మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో, పాపిరెడ్డి పల్లె గ్రామం నుండి పాపిరెడ్డి పల్లె గ్రామం అధ్యక్షులు ముక్కా చెంగల్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగంపేట గ్రామం నుండి అనుములగుండం చంద్రమోహన్ ఆధ్వర్యంలో గొబ్బురి వారి పల్లి పంచాయతీ నుండి మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్ ఆధ్వర్యంలో, పెద్దఓరంపాడు పంచాయతీ బెస్తపల్లె గ్రామం నుండి సారా సురేష్ ఆధ్వర్యంలో రాళ్ల చెరువు పల్లె నుండి చింత సుబ్రహ్మణ్యం కుమారుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో సంజీవ్ పురం గ్రామం నుండి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో చలం పాలెం గ్రామం నుండి రమణ రాజు ఆధ్వర్యంలో

రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి అన్ని గ్రామ పంచాయతీల నుండి గ్రామ పంచాయితీల అధ్యక్షులు గ్రామపంచాయతీ



కమిటీ మెంబర్లు గ్రామాల అధ్యక్షులు మరియు ప్రజలు లక్షలాదిగా తరలి రూపన్న బలం లక్షలాది గా జనం కళ్ళకు కట్టినట్టుగా నియోజకవర్గం నుండి ప్రజలు కడప మహానాడు పసుపు పండుగకు బయలుదేరిన ఉత్సాహం మరుపురాని ముక్కా రూపానంద రెడ్డి ఆనందానికి నిదర్శనం రూపన్న బలంలక్షలాదిగాజనంరైల్వేకోడూరు నియోజకవర్గం.

# నర్సరావుపేట నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలసిపిఐ పంపిణీ

**జనసముద్రంన్యూస్, మే 29,**
**నర్సరావుపేట, పల్నాడు జిల్లా:**

నరసరావుపేటలోజూన్7నజరిగేసిపిఐనరసరావుపేట నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయాలంటూ గురువారం రొంపిచర్ల మండలంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల కేంద్రమైన రొంపిచర్లలో జరిగిన

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం, ఇండ్ల స్థలాల కోసం, అనేక కాలనీల నిర్మాణం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేసి సాధించిందని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని, నాగార్జున సాగర్ సాధించటంలో సిపిఐ కీలక పాత్ర



పోషించిందని అన్నారు. జూన్ 7న నరసరావుపేట లో జరిగే సిపిఐ నియోజకవర్గ మహాసభలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అనంతరం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, సిపిఐ ఏరియా సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ప్రజానాట్యమండలి నాయకులు షేక్ చిన్న జాన్ సైదా, మండల నాయకులు పిడెం హుస్సేన్, మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఏడితో రైతు సంఘ బృందం ముఖాముఖి

**రామాపురం జనసముద్రం న్యూస్ మే 29 :**

అన్నమయ్యజిల్లా రామాపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం రైతులతో అగ్రికల్చర్ ఏడి గతో ముఖాముఖి సమావేశం జరిగింది ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అగ్రికల్చర్ ఏడి ఖరీఫ్ సీజను ప్రారంభమై అయింది కదా రైతులకు సంబంధించిన బడిన వేరుశెనగ వడ్లు మరి రకరకాల కాయ దానం కావాలి కదా మీకు ప్రభుత్వ నుంచి గైడెన్స్ ఏమన్నా వచ్చినాయా అని మేడం ని అడగడం జరిగింది వేరుచెని కాయలు మంజూరు అయిందని అయితే అది ఏవిధంగా ప్రాసెస్ జరగాలని మాకు గైడెన్స్ రాలేదు అని ఏడి చెప్పడం జరిగింది రంగారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఒకవైపున కరువుతో మరి ఒక వైపున అకాల వర్షాలతో రైతులు పెట్టిన పంట దిగుబడి రాక మామిడి తోటలో అరాకొర కాశినేటీకి అకాల వర్షాలతో నేలమట్టం అయినాయి అరకురా వర్షాలు పడిన దాని వలన రైతులు దుఃఖిచేసుకుని వేరుశనగ వడ్లకు ఎదురుచూస్తున్నారు ఈ విషయాన్ని మీరు ప్రభుత్వానికి తెలియజేసి అతి తొందరలో రైతులకు చేతవేసే విధంగా మీరు చర్యలు తీసుకోవాలనిఅని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వాలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొలం పెట్టుకునే



విధంగా రైతులకు విత్తనాలు అయితేనే దానికి సంబంధించిన మందులు అయితేనే 90%తో సబ్సిడీలు మంజూరు చేసి రైతులకు చేరవేయాలని దాదాపుగా రైతులు ఇప్పటికే నష్టపోయి పెట్టిన పంట రాక తగిన గిట్టుబాటుధర లేక ఇదే సీజన్లో రైతుల తీసుకున్నటువంటి క్రాప్ లోన్లు కూడా రెన్యువల్ చేయడం జరుగుతా ఉంది రైతులు డబ్బులు లేక సతమతమవుతున్నారు దీనిపైన ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మేము ప్రభుత్వాలకు రైతు సంఘంగా ఒకే డిమాండ్ చేస్తున్నాం

ఈ సమావేశానికి వెంకట్ నారాయణ రెడ్డి వెంకట్రాంరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు

# మహానాడుకు తరలి వెళ్లే టిడిపి కార్యకర్తలకు అన్నదానం




**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్, 29 :**

కడపలో జరిగే మహానాడుకు తరలి వెళ్లే టిడిపి కార్యకర్తలకు ఒంటిమిట్ట చెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ గుడి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు రాజంపేట వైపు నుండి కడప లో జరిగే మహానాడుకు వెళుతున్న టిడిపి కార్యకర్తలు ప్రతి ఒకరు దాదాపుగా 8000 మంది కి అన్నదానం వడ్డించారు

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుంకేసుల భాష, యువ నాయకులు రఘునాథరెడ్డి, పలుకూరి దత్తాత్రేయ, దిలీప్, నాగార్జున, మదన్ మోహన్ రెడ్డి, వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహానాడు వెళ్లే టిడిపి కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆహార పదార్థాలు వాటర్ బాటిల్ అందజేశారు.


# చింతలపూడి మండలం కొవ్వూరుగూడెం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు

**జనసముద్రం న్యూస్**
**చింతలపూడి ప్రతినిధి మే29**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు కె.వి. యన్.ప్రభు కుమార్ , డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి స్టేషన్పరదిలో,చింతలపూడిమండలంలోనీనాగిరెడ్డిగూడెం , కాంచనగూడెం, రేచర్ల , తలార్లపల్లి గ్రామము నకు చెందిన ఇస్లావతు కోటేశ్వర రావు , కాలబట్టుల కృష్ణ వేముల మురళి కృష్ణ దేశావతు లక్మి లు పరారీలో ఉన్న నిందితులను ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి.భోగేశ్వరరావుమరియుఇస్తఫ్ఏలూరుఎస్.ఐ.ఎండ్.ఆరి ఫ్ అదుపులోకి తీసుకొని చింతలపూడి కోర్టు మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు






రిమాండ్ విధించడమైనది!

అలాగే ఈ రోజు నవోదయం 2.0 కార్యక్రమము లో భాగంగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఔట్ పోస్ట్ ను ఇస్తఫ్ ఎస్జి.పాండురంగారావుగారిసమక్షంలోప్రారంభించడమైనది! ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు , ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!


# మహానాడుకు తరలి వెళ్లిన ఒంటిమిట్ట మండల తెలుగు తమ్ముళ్లు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 29:**

గురువారంఉదయం కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి మండలానికి చెందిన సీనియర్ నాయకులు కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, చింతరాజుపల్లి బొడ్డే వెంకట రమణ, రాజుగుడుపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, గంగ పే రూరు నాయకులు కట్ట సుబ్బరాయుడు కృష్ణారెడ్డి, మంటపంపల్లి ఎంపిటిసి భాష,సాల బాద్ దేశం నాయకుడు బుజ్జి, రాచపల్లి దేశం నాయకుడు మౌలాలి కృష్ణారెడ్డి, తదితర నాయకుల ఆధ్వర్యంలో నాయకులు మహానాడుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్టచెరువు డైరెక్టర్ రేవెల్ల బాలు మున్నయ్య మామిళ్ళ రామకృష్ణ, పల్కూరు శ్రీరాములు , మైనార్టీ నాయకుడు మాది కో ఆప్షన్ నెంబర్ షేక్ అజిమతుల్లా,కట్టా చలపతి, ఖాదర్ బాషా, బిసి నాయకులు వెంకటేష్ ఖాదర్బాషా, యువ నాయకులు ఆర్. ముని శంకర్ మఠం రాజు, చింతరాజుపల్లికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# స్వరనీరాజనం పాటల పోటీల ఆహ్వాన పత్రికలు పాత్రికేయులకు అందజేత

**జనసముద్రంన్యూస్, మే29 , మాచర్ల బీ**

పట్టణంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం మానుకొండకళ్యాణమండపంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళాపరిషత్వారి ఆధ్వర్యంలో జరగనున్న“స్వరనీరాజనం”కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ నిర్వాహకులు మాచర్ల పట్టణంలోని పాత్రికేయులకు గురువారం అందజేశారు.



## సమస్య ఉంటే చెప్పండి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము



జనసముద్రం న్యూస్ . మే.30 ఏలూరు జిల్లా

జీలుగుమిల్లి మండలం అంకన్న గూడెం గ్రామంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము అభివృద్ధికార్యక్రమాలు పరిశీలించారు

ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికులను కలిసి మాట్లాడుతూ సమస్య ఏదైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పంచాయితీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో చేసిందని అందులో భాగంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం 80 లక్షల వ్యయంతో పంచాయతీలో వేయడం జరిగిందని తెలిపారు. పోలవరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జీలుగుమిల్లి మండలానికి ఏడు కోట్ల నిధులు తీసుకువచ్చారని ప్రత్యేకంగా అంకన్నగూడెం పంచాయతీకి80 లక్షల వ్యయం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే కి అంకన్నగూడెం పంచాయతీ పై ప్రత్యేక అభిమానం ఉందని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది.

## చేనేతల రుణ మాఫీ అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్,ఆ శాఖ జిల్లా ఏ.డి లకు వినతి పత్రాలు అందజేత





యాదాద్రి భువనగిరి జిల్లా (మే.29)
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:

చేనేతల రుణమాఫీకి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ గురువారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ కు,సంబంధిత శాఖ జిల్లా ఏ.డి కి భూదాన్ పోచంపల్లికి చెందిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు కొంకి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి మిర్యాల కృ ష్ణమూర్తి లు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.గతరెండున్నరనెలల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందనీ,ప్రకటించిన నెల రోజులకు జీ.వో కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.2 లక్షలు ఉన్న వారికి కూడా రుణ మాఫీ చేస్తా మని మాట ఇచ్చారని,జీవో ప్రకారం లక్ష లోపు వారు కూడా ఇంతవరకు రుణమాఫీ కాలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.లక్షలు రుణమాఫీని వచ్చే నెల 15వ తేదీ లోపు చేయాలని కోరారు.చేయని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో 15వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలకు కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నా రు.

రైతులకు మాదిరిగా 2 లక్షలు రుణమాఫీ చేయాలని కోరారు.

## అంతర్జాతీయ యోగా దశాబ్ది దినోత్సవ వేడుకలు..

## నిర్వహించిన డాక్టర్ మాదాడి శ్రీదేవి..





జనసముద్రం న్యూస్ మే 29 ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున డాక్టర్ మాదాడి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆయుష్ విభాగం యోగాశిక్షణదారుడుసాతూరిచంటిఎల్కతుర్తిగ్రామపంచాయతీ ఆవరణంలో యోగా శిక్షణ తరగతులు

నిర్వహించి ఈ తరగతులు మీ ఎల్కతుర్తి గ్రామంలో ఉన్న ప్రజలందరికీ నేర్పే విధంగా కార్యాచరణ చేపట్టాం మీ భవిష్యత్తుకు పునాది డాక్టర్ మాదాడి శ్రీదేవి మాట్లాడుతూ. ఈ తరగతులు రోజు చేసే పనిలో ఒక భాగము మీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తుంది దీన్ని మీరు తూచా తప్పకుండా రోజు ఒక గంట సమయం కేటాయించి మీరు చేసినట్లయితే మీ ఆరోగ్యాన్ని మీరు కాపాడుకున్న వాళ్లు అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎన్ ఎం.కె. పుష్పలత, ఆశా వర్కర్లు ఈ. రజిత, జె రాధిక, ఏ. రమ, గొడిశాల వినయ్, గొడిశాల వజ్రమ్మ, జెట్టి కనకయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపూర్ లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ నాయకులు..



జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మే 29 మండలం

ఎల్కతుర్తి మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామ నివాసి ముటికే కుమార స్వామి కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 60.000 వేల రూపాయల గల చెకు ను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్ ఆధ్వర్యములో భాదితునికి చెక్ ను అందించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

మూటీకే కుమారస్వామి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యం బాగుకోసం ఈ సహాయ నిధిని చెక్కును అందించామని ఈసందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమములో చిర్ర సుదర్శన్ గౌడ్, పెంద్యాల భాస్కర్, ఆరేపల్లి సమ్మయ్య, పెంద్యాల సామెల్, గూటం శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కార్తీక్, పంజాల అభిషేక్, రవీందర్, కొండల్ రెడ్డి, రామరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్‌మల్కాజ్‌గిరిజిల్లా (మే29) జనసముద్రం న్యూస్

ఉప్పల్ నియోజకవర్గం ఏ ఎస్ రావు నగర్:- నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బ్రమ్మ కుమారిల ఆధ్వర్యంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,బ్రమ్మ కుమారులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.మే 29

గుడివాడ పట్టణ స్థానిక రైల్వే స్టేషన్ రోడ్లో వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో పోలీసువారికి సమాచారం అందజేసి అన్ని తామై అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్..

ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ సమాజమే దేవాలయం గా భావిస్తూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఆకలితో ఉన్న అనార్థులకు ఆకలి తీర్చడమే కాకుండా అనాథ అంత్యక్రియలు కూడా చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, అదేవిధంగా ఈరోజు గుడివాడ పట్టణ స్థానిక రైల్వే స్టేషన్ రోడ్లో కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ స్థానికులు ఆర్కే వారియర్స్ కి సమాచారం అందజేయగా, పోలీసువారికి సమాచారం అందజేసి అంతక్రియలుచేయడం జరిగింది అని తెలియజేశారు, పవిత్రమైన జన్మ ఏదైనా ఉందంటే అది మానవ జన్మని ఆ మానవ జన్మకి పరిపూర్ణత జన్మించినప్పుడు ఎంత పరిపూర్ణతగా ఉంటారు మరణించినప్పుడు కూడా అదే పరిపూర్ణత ఉండాలని నా ఆకాంక్ష అని, మానవత్వాన్ని బ్రతికించాలని తెలియజేశారు

ఇంత పవిత్రమైన కార్యక్రమానికి శక్తిని ప్రసాదిస్తున్న ఆ భగవంతుడికి మరియు గుడివాడ పట్టణ ప్రజల ఆశీర్వాదంతోముందుకువెళుతున్నానని తెలియజేశారు మానవత్వాన్ని బ్రతికించాలని గుడివాడ పట్నంలో అనాథలు గాని, పిల్లలు లేకపోయినా తల్లిదండ్రులు గాని ఎవరైనా ఉంటే అన్ని నేనే ఇలాంటి దాహన సంస్కారాలు చేస్తున్నానని, ఇప్పటివరకు 133 అనాథ మృతదేహానికి అంతక్రియలు చేయడం అంటే ఆ భగవంతుడు ఇచ్చిన శక్తి అని తెలియజేశారు, ఆ వృద్ధుడు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో నేతాజీ నైజం సామాజికవేత్త అత్తులూరి రవికిరణ్, గాదే చరణ్,మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు

## రక్తసంబంధంలోనే కాదు...వారసత్వంలోను సేవాగుణాలతో ప్రజల మన్నలు పొందుతున్న కాకాని వారసుడు





జనసముద్రం న్యూస్,
విజయవాడ ప్రతినిధి ,ఎన్టీఆర్ జిల్లా ,విజయవాడ

ఎన్టీఆర్ జిల్లాలో ప్రతి నెల నిర్వహించేటువంటి గొల్లపూడిలోని ఈవీఎం స్టోరేజ్ ఎన్నికల గోడౌన్ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో తనిఖీ నిర్వహించగా అరుదైన సంఘటన చోటు చేసుకుంది...మళ్ళీ సేవగుణం చాటుకున్న కాకాని వారసుడు..వివరాల్లోకి వెళ్తే..

ఎన్టీఆర్ జిల్లా ,గొల్లపూడి

వేసవికాలం ఉష్ణోగ్రతల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎన్టీఆర్ జిల్లాలోని ఈవీఎం గోడౌన్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది కోరకు ఫ్యాన్లు సమకూర్చాలని అధిక ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నాం అని విజ్ఞప్తి చేయగా..వెంటనే స్పందించిన కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు మరియు ఎన్టీఆర్ జిల్లా బిజెపి నాయకులు కాకాని తరుణ్ వారి సిబ్బంది ద్వారా ఫ్యాన్లను సమకూర్చారు.. ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల సిబ్బంది కాకాని తరుణ్ కు వెంటనే స్పందించి, ముందుకు వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ... తన వంతు సహాయం చేయడానికి ప్రతి ఒక్క కార్యక్రమంలో ముందుంటూ మార్గదర్శి గా నిలుస్తున్న డాక్టర్ తరుణ్ కాకానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే స్ఫూర్తితో ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, కార్పొరేటర్లు, ఇతర దాతలు ముందుకు వచ్చి ఎన్టీఆర్ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ విజయవాడకు బుడమేరు వరదల సమయంలోకూడా తమ సంస్థ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు విరాళంగా అందించిందని గుర్తు చేశారు. అమరావతి బోటింగ్ క్లబ్ తరఫున ఎన్టీఆర్ జిల్లాకు ఎల్లప్పుడు వారి సహకారం అందిస్తామని తెలిపారు గతంలో కూడా అమరావతి బోటింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీ. ఎస్.డి.ఆర్.ఎఫ్.తీవ్రఉష్ణోగ్రతతో ఇబ్బంది పడుతుంటే, వారి దృష్టికి వచ్చిన వెంటనే సిబ్బందికి ఫ్యాన్లు సమకూర్చామని గుర్తు చేశారు.. అమరావతి బోటింగ్ క్లబ్ అధినేత కాకాని తరుణ్ నేటితరం వారికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా వారి సేవలను కొనియాడారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..కాంగ్రెస్ పార్టీ నాయకులు



జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మే 29 మండలం

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో ముష్కే స్వరూప భర్త కుమారస్వామి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్‌చెక్కును కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 30.000 వేల రూపాయల మంజూరైన చెక్కును గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ. నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిసహాయనిధిద్వారాచికిత్సకుఆర్థికసాయం అందిస్తుందని అన్నారు.

లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, ఉప సర్పంచ్ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రావుల గుండయ్య, రావుల కుమారస్వామి,బండి సుధాకర్, కుక్కల రాయమల్లు, సోనబోయిన కొమురయ్య, పైడిపల్లి కృష్ణంరాజు, ఆరెపల్లి ప్రభాకర్, పైడిపల్లి రాములు, వేముల జ్ఞానేశ్వర్, ఆరెపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ ఎదుట విద్యుత్ జేఏసీ ధర్నా




జనసముద్రం న్యూస్,పినపాక, మే 29.

ఉత్తరప్రదేశ్‌లోనివిద్యుత్‌సంస్థలను ప్రైవేటీకరించాలనే ప్రయత్నన్ని నిరసిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల సరిహద్దులో గల బీటీపీఎస్ లో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించారని నిరసిస్తూ పలు నినాదాలతో ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి బి. రవి ప్రసాద్ ప్రసంగించారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులందరు ఐక్యఉద్యమంచేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా డిస్కములను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తుందనే ఆరోపించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆ రాష్ట్ర విద్యుత్ నాయకులపై అప్రజాస్వామికంగా కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులందరు ఉత్తరప్రదేశ్‌ఉద్యోగులకుఅండగానిలవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్ల అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ రవితేజ, బీసీ అసోసియేషన్ నాయకులు సాయిరాం, కార్మిక సంఘం-1535 రీజనల్ అధ్యక్షులు వి. ప్రసాద్, కార్మిక సంఘం- 327 అధ్యక్షులు బి.కృష్ణ, కార్మిక సంఘం-1104 నాయకులు వెంకట్రాం, సిఐటియు నాయకులు వీరస్వామి కార్మిక సంఘం నాయకులు ఆర్. రామచందర్, సిద్దల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవి సరే, ఉన్న బడుల సంగతేంటి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మే 29

మహబూబాబాద్ పట్టణ పరిధిలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతామని నోటిమాటలు తప్ప ఆచరణ ఉండడంలేదని,ఇస్తున్నహామీలఅమలుకు అవసరమైన నిధులను కేటాయించడంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయం వద్ద టీపీటీఎఫ్ జెండాను సీనియర్ నాయకులు బి. అంజయ్య ఎగురవేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అందులో సగం మాత్రమే ఇస్తున్నారని మాటలకు, చేతలకు పొంతన ఉండడం లేదని అన్నారు.ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్తరకం పాఠశాలలను నెలకొల్పి అప్పటికే ఉన్న పాఠశాలలను బలి పెడుతున్నారని అన్నారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్స్‌కుపిల్లలనుఎక్కడనుంచి తెస్తారని ప్రశ్నించారు. గ్రామాల్లో ఉన్న బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టణ ప్రాంతాల్లో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తే అందరికీ విద్య అనే ప్రాథమిక విద్యా హక్కుకు తూట్లు పొడిచినట్లేనని అన్నారు.

ఉపాధ్యాయుల,విద్యారంగ సమస్యలను పరిష్కరించి టీచర్ల ఏకాగ్రత శ్రద్ధ పిల్లల మీద మాత్రమే పెట్టె ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. సమస్యల కోసం అడిగితే ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేయడం సరికాదని అన్నారు.ఏడో గ్యారంటీగాఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,ప్రజానీకానికి ప్రజాస్వామ్యాన్ని ఏడో గ్యారెంటీగా తానే ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మర్చిపోయి మాట్లాడడం సరికాదన్నారు.బడిబాట ను మొక్కుబడిగా కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కోరారు.ప్రభుత్వ బడులు అంటే టీచర్లవి, పేద ప్రజలవి అని వాటిని కాపాడుకునే బాధ్యత వారిది మాత్రమే అన్నట్లు ప్రభుత్వం భావించడం భావ్యం కాదని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు .శ్రీశైలం ఐలబోయిన .సువర్ణ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం .శ్రీనివాస్ రాచకొండ. ఉపేందర్ కొండం .జనార్ధన్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా భాను వివిధ మండలాల బాధ్యులు గణపురం. బిక్షపతి ఎస్ .లింగారెడ్డి గుండ్ల .విజయకుమార్ శివకుమార్ కదిరె .ప్రభాకర్ సజ్జనం .విద్యాసాగర్ బాబురావు కె. వెంకటేశ్వర్లు సీనియర్ సభ్యులు మెట్టు. విజయ జి .అరుణ విజయరాజ్ జి .బద్రు మనోహర్ రవీందర్ ఎస్. వెంకటేశ్వర్లు చిందం. శ్రీనివాస్ సిహెచ్ .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 30,05.2025

# సాయి సన్నిధిలో నేటితో ముగియనున్న 18వ వార్షికోత్సవాలు

మే 29 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండల కేంద్రంలోని షిరిడీసాయి సన్నిధిలో 18 వ వార్షికోత్సవ వేడుకలో భాగంగా గురువారం ముక్కామల పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీధర స్వామీజీ, చండి ఉపాసకులు శ్రీ కో దకుండా శ్రీరామశరణ్ శర్మ శైవాగమ ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ శాసన గుండా శివశంకర శర్మ చేతుల మీదుగా గవ్యంత పూజలు అష్టోత్తర శత కలశ ఆవాహన గురుదత్త హవన సహిత రుద్ర హవనమువాస్తు , మహా పూర్ణాహుతి, గోవృషభ కళ్యాణం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

అదేవిధంగాఉదయం 11 గంటలకు స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వరస్వామికళ్యాణమహోత్సవంనిర్వహించారు.సాయంత్రం సమయంలో మొక్కపాటి బ్రహ్మం





నేతృత్వంలో కోలాటం భజనలతో సాయిబాబా పల్లకి సేవ శోభాయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు మరియు సిబ్బంది,వేద పండితులు విచ్చేసిన సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ భవనం ప్రారంభోత్సవం- గొల్ల కురుమ భవనం నిర్మాణానికి శంకుస్థాపన పాల్గొన్న బీర్ల అయిలయ్య ఎంపీచామల







జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవం, కురుమ సంఘం నిర్మాణము కోసం భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య . భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల అయిలయ్య గారిని ,చామల కిరణ్ కుమార్ గారిని డప్పు,డోళ్ల చాప్పుళ్ల మధ్య గజ మాల తో గొల్ల కురుమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు.

# పేద విద్యార్థినికి పెద్ద సాయం

**- తండ్రి మరణంతో నిలిచిన చదువు**

**- ఉచిత విద్య అందించేందుకు ముందుకు వచ్చిన అక్షయ స్కూల్ యాజమాన్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

కుటుంబ పెద్ద ఆకస్మిక మరణంతో పేదింటికి చెందిన ఆ కుటుంబంలో చీకట్లు అలుముకున్నాయి. రెక్కాడితేగానిడొక్కాడని ఆ ఇంటిలో పూట గడవడమే కష్టం కాగా తల్లి కూలీ పనులు చేస్తుండగా పాఠశాలకువెళ్లాల్సినపిల్లలుఇంటికేపరిమితమయ్యారు. తండ్రి మరణంతో అర్ధాంతరంగా చదువు ఆగిన విషయంతెలుసుకున్నఅక్షయపాఠశాల యాజమాన్యం ఓ బాలికకు ఉచిత విద్యను అందించేందుకు



ముందుకు వచ్చి ఈ మేరకు గురువారం ఆ బాలికకు ఉచిత ప్రవేశం కల్పిస్తూ ఉచిత విద్యకు పాఠశాల యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. పూర్తి వివరాలలోకి వెళితే.. చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, అసలే కూలీ పని చేస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్న సమయంలో ప్రమాదంలో మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారి వారి పిల్లల చదువులు కూడా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాల నిర్వాహకుడు తమ్మిడి కనకరాజు దివంగత మహేందర్ ఇంటికి వెళ్లి పెద్ద కూతురు సిరి చందనకు నర్సరీలో ఉచితంగా విద్య అందిస్తానని హామీ ఇచ్చాడు. ఇచ్చిన హామీ మేరకు గురువారం తన పాఠశాలలో ఆమెకు ప్రవేశం కల్పించారు. ఉచిత విద్యను అందిస్తూ తన ఉదారతను చాటుకున్న పాఠశాల కరస్పాండెంట్ కనకరాజును గ్రామస్తులు అభినందించి నిరుపేద కుటుంబంలోని చిన్నారి పట్ల ఉదారతను కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# విత్తనాల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

మండలంలోని వివిధ విత్తనాల ఎరువుల షాపులను తనిఖీ చేయడం జరిగింది విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని నిషేధిత విత్తనాలను గాని ఎరువులు పురుగుమందులు గాని అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం, ఎరువుల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, రైతులు రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి డి మల్లేష్ ఆదేశాలు జారీ చేశారు. శు



క్రవారం మండలంలో వివిధ ప్రైవేటు, పిఎస్ఎస్ ద్వారా సరిపడా విత్తనాలు, ఎరువులు షాపులను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు సంబంధించి సరిపడా ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, పచ్చి రొట్టె విత్తనాలైనా జీలుగా,జనుము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భువనగిరి నందు 50 క్వింటాల్లో జీలుగా , ఐదు క్వింటాల జనుము 50% సబ్సిడీ మీద పంపిణీ చేయడం జరుగుతుందనారు. రైతులు తమ యొక్క ఆధార్ , పటదారి పాసుబుక్కు తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలను కొనుగోలు చేయగలరు జిల్లా తనిఖీ అధికారులుగా ఏడిఏ నీలిమ , బీబీనగర్ వ్యవసాయ అధికారి పద్మ, తనిఖీ అధికారులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామ మహిళలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 29

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా సమీప బంధువులకు జాబితాలో పేరును చేర్చి నిజమైన లబ్ధిదారులపేర్లులేకపోవడంతోజమ్మికుంట మండలంలోని మడిపల్లి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు తయారు చేసే కమిటీఇస్తానుసారంగాతయారుచేయించారనివాపోయారు .ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్యదర్శి మృతికి సంతాపం


జన సముద్రం న్యూస్ భీమారం మే 29:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామపంచాయతీ ఎర్రజుల చంద్రమౌళి గుండెపోటుతో మృతి చెందడంతో గురువారం రోజున భీమారం ఎంపీడీవో మధుసూదన్, ఎంపీఓసతీష్ రెడ్డి, భీమారం మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంతాపం



తెలియజేశారు

# షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న చింతల వెంకటేశ్వర రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.29) జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం హన్మాపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగపురి బాలమ్మ – వెంకటయ్య దంపతుల షష్టిపూర్తి కార్యక్రమం మాంగళ్య ఫంక్షనహాల్ యాదగిరిగుట్టలో జరిగింది.

ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# జైహింద్ యాత్ర ర్యాలీలో పాల్గొన్న టీపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.29)
జనసముద్రం న్యూస్ మేడ్చల్:

ఆపరేషన్ సింధూర్ ని రాజకీయాలకు వాడుకుంటున్న బిజెపి పార్టీ నీచ రాజకీయాలను ప్రజలకు వివరించి, భారత్,పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును ఎండగడుతూ,దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు దేశం యావత్తూ అండగా ఉందని సంఘీభావం తెలపాలన్న సంకల్పంతో ఏఐసిసి పిలుపు మేరకు,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో గురువారం రోజున జై హింద్ యాత్ర ర్యాలీ లో మరియు కెజిఆర్ కన్వెన్షన్ (నిజాంపేట్ – బాచుపల్లి రోడ్డు ) జరిగిన సభలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గంఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.





# బంగారు రైతు ఆయిల్ పామ్ అవగాహన సదస్సు




చొప్పదండి(మే.29)(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల కేంద్రంలో ఆయిల్ పామ్ సాగుచేసిన రైతులు మంచి ఆదాయం పొందవచ్చుని అంతర పంటల ఆదాయం ఆయిల్ పామ్ తోటలలో నాలుగు సంవత్సరాల తర్వాత ఆయిల్ పామ్ దిగుబడి ప్రారంభం అవుతుందని ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా పాక్షిక నీడ అవసరమాయ్యే, కోకో, వక్క, పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చుని చెప్పటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పెట్టిన రైతులకి లోహియా ఎడిబుల్ ఆయిల్స్ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈవో రమ్య శ్రీ, లోహియా డిప్యూటీ మానేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ, రైతులు సోమ మల్లారెడ్డి, మరిమడ్ల అంజయ్య, రైతులు రెడ్డిలు పాల్గొన్నారు.

# హర్ష టయోటా కార్ షోరూమ్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి బైపాస్ రోడ్ లోని హర్షా టయోట కార్ షోరూం ను ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో టయోటా షోరూం పీకే ఎం ఎస్ ఆర్ అవతార్ సింగ్, విపిప్రశాంత్ సేల్స్, బాల కృష్ణ రెడ్డి రీజియన్స్వామి యు ట్రస్ట్ జయంరాంబాబు సర్వీస్ మేనేజర్, సతీష్ అడ్మిన్ మరియు భువనగిరి సేల్స్ టీమ్, మరియు భువనగిరి తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, తాడూరి నరసింహా, కృష్ణ యాదవ్, సర్వే ఉపేందర్, పిట్టల వెంకట్, బెండే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ పార్థివ దేహానికి నివాళులర్పించిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.29) జనసముద్రం న్యూస్

వలిగొండ మండలం మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన గురువారం రోజున పరమపదించారు.వారి అంతక్రియలో పాల్గొని వారి పార్ధివదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబసభ్యులను పరామర్శించి,అంతిమయాత్రలో పాల్గొన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.



# ప్రతి ఇల్లు లేని నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము

## గంగారం మండల కేంద్రములో ఇందిరమ్మ ఇల్లు కు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

మహబూబాబాద్ జిల్లాజన సముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం మే 29

గంగారం మండల కేంద్రములో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్.గ్రామీణాభివృద్ధి.స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గంగారం మండల కేంద్రానికి చెందిన సిద్దబోయిన కోటమ్మ రంగయ్య దంపతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్యం లో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమం ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తూ రాష్ట్రం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను అందించి పేదవారి చిరకాల కోరికను తీర్చాలని నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల ను అందించిన తరుణంలో గంగారం మండల కేంద్రానికి మొదటి విడతలో మంజూరైన 27 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను ఎంపిక చేసిన వారికి మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క చేతుల మీదుగా అందించడం జరిగింది.గంగారం మండలంలోని



వివిధ గ్రామాలకు చెందిన 12 కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్యం లో ప్రతి పేదవాడికి విడతల వారీగా పెంకుటిల్లు పోయి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే భాధ్యత మా ప్రభుత్వానిది అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ప్రతి సోమవారం ఇవ్వడం జరుగుతుందని ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి ఆర్థికంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను ఇస్తున్నాం కాబట్టి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఆర్థికంగా సహాయం చేసి చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు.పెళ్లి చేసుకొనే నూతన దంపతులకు కళ్యాణ లక్ష్మి అందిస్తామని అన్నారు.అలాగే వయస్సు లేని మైనర్లకు వివాహాలు చేయరాదని అల చేస్తే చట్ట రీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్ గంగారం ఎమ్మార్వో బాలకిషన్ ఎంపిడిఓ అప్పారావు హౌసింగ్ ఏ ఈ లాల్బాబ్ .పంచాయతీ సెక్రటరీ రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ మాజీ ఎంపిపి సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రమ సురేష్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుండగానీ శ్రీధర్.ఎమ్మార్ పిఎస్స్ అధ్యక్షులు రిపోర్టర్ మెంతిని సురేష్ జే.సాంబయ్య బి.వెంకటయ్య తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్కా యాదగిరి గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు జెజ్జరీ రాము సమ్మయ్య నర్సయ్య మాజీ సర్పంచి చింత సారక్క తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ గడ్డపై అన్ని స్థానాల్లో టీడీపీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం

- ముఖ్యమంత్రి చంద్రబాబు,నారా లోకేష్ చేసిన ప్రసంగం అద్భుతం
- కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం
- మహానాడుకు అనూహ్య స్పందన
- జగన్ పాలన మొత్తం అవినీతి మయం
- మహానాడు బహిరంగసభ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,మే 29:-

రాయలసీమ గడ్డపై భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కడపలో చివరి రోజు జరిగిన రాష్ట్ర మహానాడు బహిరంగ సభ వేదికను ఉద్దేశించి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఈ మహానాడు వేదికపై రాష్ట్ర అభివృద్ధితో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం గురించి రాష్ట్ర ప్రగతి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ చేసిన ప్రసంగం ఎంతో అద్భుతమని కొనియాడారు. భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధితో పాటు తెలుగుదేశం పార్టీలో పార్టీ పున:నిర్మాణం పై తీసుకున్న నిర్ణయాలను వారు కొనియాడారు.దీంతో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సవాన్ని ఇస్తోందని పేర్కొన్నారు.మహానాడు కు ప్రజల్నించి అనూహ్య స్పందన లభిస్తోందని పేర్కొన్నారుజగన్ పాలన మొత్తం అవినీతిమయమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు బ్రాండ్ గా నిలుస్తారని తెలిపారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సూపర్ పవర్ అని అభివర్ణించారు.భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ దేశంలో ఉన్న ఇతర పార్టీలకు ఆదర్శంగా నిస్తుందని పేర్కొన్నారు.కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన కార్యకర్తల సైన్యం తెలుగుదేశం పార్టీకి ఉండడం కొండంత బలమని పేర్కొన్నారు.కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ఉండడం ఇది దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక రికార్డు సంపాదించు కుందన్నారు.

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూనే కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచిస్తున్న నాయకుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ అగ్రస్థానంలో నిలుస్తారని మునియాడారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన విద్వాంస పాలనపై వారి మండిపడ్డారు.

వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని తెలిపారు. జగన్ రెడ్డి తన ఇలాకాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు కడపలో జరిగిన టీడీపీ మహానాడు బహిరంగ సభకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది కార్యకర్తలతో కలిసి సుమారు 200 వందల వాహనాలకు పైగా తరలి వెళ్లాయి.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడప జిల్లాలో మహానాడు జరగలేదని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ఆధ్వర్యంలో తొలిసారి ఇక్కడ మహానాడు జరిగిందన్నారు.దానికి ప్రధాన కారకుడు నారా లోకేష్ బాబు అని అన్నారు.వైసిపి కి పట్టు ఉన్న కడప జిల్లా లో ప్రజలు ఆదరాభిమానాలుచూపించారని కొనియాడారు.

మహానాడు కడపలో నిర్వహించాలన్న రోజు నుంచి నారా లోకేష్ ప్రత్యేకంగా అన్ని ముందుండి నడిపించారన్నారు.మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు చూశాయన్నారు.

గత ఎన్నికల్లో కడప జిల్లాలో 7సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని..ఈసారి 10కి 10గెలవడమే కాకుండా రాయలసీమలో 54స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు.

ముఖ్యంగా రాయలసీమలో అనేక ప్రాజెక్టులు,స్టీల్ ప్లాంట్,ఇతర పరిశ్రమల గురించి ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు.నారా లోకేష్ బాబు ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారనీ కొనియాడారు.

మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీరాంపురంతండా లో వైభవంగా జరిగిన రాములవారి వార్షికోత్సవం పాల్గొన్న దేశావత్ మల్లయ్య నాయక్



జనసముద్రంన్యూస్, మే 29, వెల్దుర్తి మండలం :

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శ్రీరాంపురం తండా గ్రామంలో రాములవారి వార్షికోత్సవంగ్రామస్తులు, పెద్దలు మరియు పురోహితులు నడుమ ఘనంగా , అత్యంత వైభవంగా జరిగింది.

ఈ పూజకు పాల్గొన్న వెల్దుర్తి మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశవత్ మల్లయ్య నాయక్ మరియు గ్రామ పెద్దలు, నాయకులు పీలు నాయక్ భీమ్లా నాయక్ పాల్గొన్నారు.

# నేడు జరిగిన జై హింద్ యాత్రలో భాగంగా





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 29 మే

ఆపరేషన్ సింధూర్ – దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలుస్తూ.. యావత్తు దేశమంతా అండగా ఉందని సంఘీభావం తెలపాలన్న సంకల్పంతో ఏఐసిసి పిలుపు మేరకు జై హింద్ యాత్రలో పాల్గొన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ సభ్యులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు,ఛైర్మెన్ లు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,NSUIనాయకులు, సేవదల్ నాయకులు,బీసీ సెల్సభ్యులు,ఎస్సి సెల్ సభ్యులు,మైనారిటీ సెల్ సభ్యులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నుంచి భారీ ఎత్తున బయలుదేరిన తెలుగుదేశం పార్టి నాయకులు కార్యకర్తలు









(జనసముద్రం న్యూస్)మే, 29,

కడప లో జరుగుతున్న 44వ మహానాడు సందర్భంగా పెనుకొండ నుండి కడపకు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల నుండి 170 బస్సులు మరియు 50 కార్లలో మంత్రి సవితమ్మ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పెనుకొండ నుంచి గోరంట్ల కు చేరుకున్నారు .అనంతరం గోరంట్లలోని జీవనవాండ్లపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన అల్పాహారం చేశారు అనంతరం కడపకు బయలుదేరారు.

# బి.కె పార్థసారథి గారి అభిమాని కార్తీక్ యాదవ్ పెదనాన్న గొల్ల నాగరాజు కుమార్తె వివాహం

( జన సముద్రం న్యూస్ )
శ్రీ సత్య సాయి జిల్లా. 29.5.2025

పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణానికి చెందిన బికే పార్థసారధి గారి అభిమాని కార్తీక్ యాదవ్ పెదనాన్న గొల్ల నాగరాజు కుమార్తె వివాహానికి రాజ్ కన్వర్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి గారి సతీమణి బికే కమలమ్మ గారు మరియు అల్లుడు శశిభూషణ్ పటేల్ గారు మరియు అశ్వత్ రెడ్డి, నీలకంఠ రెడ్డి, నరేంద్ర రాయల్, అభిషేక్ రెడ్డి, ఈశ్వరప్ప, అవినాష్, కుమార్, గాది మల్లికార్జున, బండారు బాలకృష్ణ మరియు తదితరులు...



జనసముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సంప్రదించండి..
9494184136

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram